# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

సోమవారం

02.03.2026


# ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్‌ను కలిసిన దొంత రమేష్

- ప్రజా భవన్‌లో అల్పాహార భేటీ  స్థానిక ఎన్నికలపై కీలక చర్చ

**హుజూరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి:**

ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ పెరుమాళ్ పిలుపు మేరకు టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ శనివారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు అల్పాహార సమయంలో జరిగిన ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగినట్లు సమాచారం ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై విశ్వనాథన్ పెరుమాళ్ ఆరా తీశారు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు అద్భుత నాయకత్వం వల్లే కాంగ్రెస్ పార్టీ మునుపెన్నడూ లేని విధంగా హుజురాబాద్ మున్సిపాలిటీని కైవసం చేసుకుందని దొంత రమేష్ వివరించారు నియోజకవర్గంలో పార్టీ బలపడి ప్రజల విశ్వాసం గెలుచుకుందని పేర్కొన్నారు ఈ విజయంపై హర్షం వ్యక్తం చేసిన విశ్వనాథన్ పెరుమాళ్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ఇదే తీరులో కష్టపడి పనిచేయాలని సూచించారు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను పూర్తి స్థాయిలో గెలుచుకుని కరీంనగర్ జిల్లా పరిషత్‌ను కాంగ్రెస్ ఖాతాలోకి తెచ్చే దిశగా శక్తి సామర్థ్యాలు వినియోగించాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే మరిన్ని విజయాలు సాధ్యమవుతాయని ఈ సందర్భంగా విశ్వనాథన్ పేర్కొన్నట్లు సమాచారం.



# ఆదిత్య ఆసుపత్రిని ప్రారంభించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి,

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (మార్చ్ 1);**

హసనాపురం డివిజన్ టీచర్స్ కాలనీలో యాజమాన్యం డాక్టర్  శ్రీలత ఈగ డాక్టర్ చంద్ర ఈగ నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య ఆసుపత్రిని ఎంపీ ఈటెల రాజేందర్ స్థానిక ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆదివారం ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే, వారి ఆదరణ పొందగలరని.. దిశగా ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్లు కృషి చేయాలని సూచించారు. అన్ని రకాల వైద్యానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆదిత్య ఆసుపత్రి అన్ని విధాలుగా సక్సెస్ కావాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హస్తినాపురం  తాజా మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్ మాజీ కార్పొరేటర్ పద్మానాయక్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి మధుసూదన్ రెడ్డి బిజెపి ఎల్బీనగర్ ఇన్చార్జి సామ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది - భీమ్ భరత్

- ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన

- చేవెళ్ల  నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్‌లి

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శంకర్ పల్లి  మండల  పరిధిలో దోబీపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఈరోజు ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల  నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సుశీల శంకర్  సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి ఉప సర్పంచ్ అంతారం శ్రీనివాస్ వార్డ్ సభ్యులు కొనింటి శశికాంత్, ఎం రామ్ రెడ్డి బి విట్టల్ రైమ్ పాషా ఇసుఫ్ సేవాలాల్ అధ్యక్షులు నసీరోద్దీన్ పెంటా రెడ్డి పలుగుట్ట నర్సింలు లక్ష్మారెడ్డి మాజీ ఎంపిటిసి అజాజ్ , కౌన్సిలర్ సమీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శివ యాదవ్ భరత్, వెంకటయ్య, కావలి గోపాల్ సాయి రాజశేఖర్ రెడ్డి,  వర్డ్ మెంబెర్స్  రఘుపతి రెడ్డి, , షేక్ రహీమ్, రాంరెడ్డి, సాయి, శంకర్,లక్ష్మారెడ్డి, నర్సింలు, యూసఫ్, వెంకటరెడ్డి, గోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు  ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శాస్త్ర విజ్ఞానంతోనే ఉజ్వల భవిష్యత్తు..

## వాణి విద్యాలయంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్ర సాంకేతిక రంగాలపై మక్కువ పెంచుకోవాలని, నిరంతరం ప్రశ్నించే స్వభావాన్ని అలవర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాజెక్టులు మరియు ఆధునిక సాంకేతిక నమూనాలను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్ద ఆగి విద్యార్థులతో ముచ్చటించి వారి ఆలోచనా విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సైన్స్ అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, దైనందిన జీవితంలోని సమస్యలకు పరిష్కారాలు కనుగొనే సాధనంగా మారాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తోందని వెల్లడించారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టామని, రాష్ట్రంలో రూ. 200 కోట్లతో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యా కమిషన్ చైర్మన్ దేశవ్యాప్తంగా పర్యటించి విద్యా విధానంలో మార్పులపై ప్రభుత్వానికి నివేదిక అందజేశారని వివరించారు. గ్రామీణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆది శ్రీనివాస్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, పాఠశాల కరస్పాండెంట్స్ బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్ యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రజక కుటుంబానికి న్యాయం చేయాలి

- ఎల్కతుర్తిలో బహుజన నాయకుల నిరసన

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకుల రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తుల దాడికి గురైన రజక (చాకలి) కుటుంబానికి ప్రభుత్వం తక్షణ న్యాయం చేయాలని బహుజన నాయకులు డిమాండ్ చేశారు ఈ మేరకు ఎల్కతుర్తి మండల కేంద్రంలో వారు నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘటనలో మొత్తం 8 మందిని నిందితులుగా గుర్తించినప్పటికీ కేవలం ముగ్గురినే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు మిగిలిన ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నప్పటికీ 10 రోజులు గడిచినా వారి ఆచూకీ కనుగొనడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు నిందితులు అగ్రకులానికి చెందినవారనే కారణంతో కేసును ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ కాలయాపన చేస్తోందని విమర్శించారు అధికార యంత్రాంగం కేసును తప్పుదోవ పట్టించి నిందితులను రక్షించే ప్రయత్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు కుల వివక్ష మూలంగా జరిగిన ఈ దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు సభ్య సమాజం తలదించుకునేలా చేసిన ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి నిందితులకు కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ సమాజాలు అండగా ఉండి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు రేణుకుంట్ల సాంబయ్య శనిగరపు రాజకుమార్ ఎర్ర ప్రకాష్ బొంకూరి రాజు జంపాల కుమార్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ రెయిన్ బో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్ నీలగిరి వార్త (మార్చి 1),**

హయత్ నగర్ డివిజన్ శారద నగర్ కాలనీలోని శ్రీ రెయిన్ బో స్కూల్ యాజమాన్యం ఉడాన్ పేరుతో వార్షికోత్సవ వేడుకలను స్కూల్ ఆవరణలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను మానసికంగా, శారీరకంగా బలంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.విద్యార్థులలో కనిపిస్తున్న క్రమ శిక్షణ, వినయం ఈ పాఠశాల యొక్క ఉన్నతమైన విలువలను ప్రతిబింబిస్తున్నాయన్నారు.చదువుతో పాటు నైతిక విలువలను, దేశభక్తిని నూరిపోస్తున్న ఈ పాఠశాల నిజమైన జ్ఞాన దేవాలయం అని కొనియాడారు. స్కూల్ చైర్మన్, ప్రిన్సిపాల్ టి. శ్రీలత మాట్లాడుతూ..తమ స్కూల్ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యాబోధనను అందిస్తోందన్నారు. చిన్నారుల మేధో వికాసానికి అవసరమైన 'ప్లే-వే' పద్ధతులను తాము అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా, పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే తమ ప్రధాన ఉద్దేశమన్నారు. సాంకేతికతను విద్యతో జోడించి, స్మార్ట్ క్లాస్ రూమ్స్ ద్వారా పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్నామని తెలిపారు. క్రమశిక్షణ, నైతిక విలువలు చిన్నతనం నుంచే అలవాటు చేయాలని ఆమె తల్లిదండ్రులకు సూచించారు.తమ పాఠశాల ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు.క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల శారీరక, మానసిక దృఢత్వానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఆధునిక కాలంలో పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా పిల్లలను సిద్ధం చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న విద్యా పద్ధతులను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా నేర్పించడం తమ పాఠశాల ప్రత్యేకతని వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను చూస్తుంటే గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.చివరగా, విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ అవార్డులు మరియు బహుమతులు అందజేశారు. విద్యార్థుల డ్యాన్స్‌లు, నాటికలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎండి ఇమ్రాన్ ఖాన్, డైరెక్టర్లు మైహిపాల్ రెడ్డి ,పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు వందలాది మంది తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



# కేశవపల్లి గ్రామంలో వేగవంతంగా డ్వాక్రా మహిళా భవన నిర్మాణం పనులు

**- త్వరలోనే పూర్తి చేస్తాం గ్రామ సర్పంచ్ మబ్బు పావని మాణిక్యం**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

మండల పరిధిలోని కేశవ పల్లి గ్రామంలో డ్వాక్రా మహిళ భవనానికి ముగ్గు వేసిన వెంటనే పనిని ప్రారంభించి చక చక పనులు జరిపించడంలో సర్పంచి ఎంతో శ్రద్ధ తీసుకొని భవన నిర్మాణానికి తోడ్పడుతున్నాడని తెలిపారు. ప్రజలకు అవసరమయ్యే విధంగా డ్వాక్రా మహిళ భవనాన్ని నిర్మించి అందించడం దేయంగా పనులను త్వరగా పూర్తిచేయాలని వెంటవెంటనే పనులు పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలోని డ్వాక్రా మహిళ భవనాన్ని నిర్మించి మహిళలకు ఉపాధి కల్పించే విధంగా భవనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు గ్రామంలో ప్రభుత్వ పరంగా ఎలాంటి పనులు వచ్చిన అన్నిటిని వెంటనే నిర్మించడంలో ముందుంటానని పేర్కొన్నారు గ్రామపంచాయతీ భవనాన్ని కూడా గత 15 సంవత్సరాలుగా పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలి వేయడం జరిగిందని దానిపైన కూడా మండల అధికారులతో చర్చించి గ్రామపం



చాయతీ భవనాన్ని కూడా పూర్తి చేస్తానని అన్నారు గ్రామ మండల అధికారులతో మాట్లాడి గ్రామపంచాయతీని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతానని గ్రామ సర్పంచ్ పావని మాణిక్యం పేర్కొన్నారు గ్రామంలో ఎలాంటి నీటి సమస్య గాని రోడ్ల సమస్యలు గానీ కరెంటు సమస్యలు కానీ ఎలాంటివి రాకుండా ప్రతి సమస్యను వెంటనే తీర్చే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు.

# శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల చివరి రోజు





**- మహా పూర్ణాహుతి, శ్రీవారి చక్రస్నానం, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, ఉభయ దేవరీలకు పుష్పయాగం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో బ్రహ్మోత్సవాలు ఆఖరి రోజునఉదయం 6-00 గంటలకు సుప్రభాతం 7-00 గంటలకు నిత్య పూజ ,ఆరాధన 9-00 గంటలకు మహా పూర్ణాహుతి 10-00 గంటలకు శ్రీ వారి చక్ర స్నానం 12-00 తీర్థ ప్రసాద గోష్టి, అన్న ప్రసాద వితరణ సాయంత్రం 4-30 నుంచి శ్రీ విష్ణు సహస్రనామ సామూహిక పారాయణం 6-30 నుంచి శ్రీ వారికి ఉభయ దేవేరీలకు పుష్ప యాగం 9-30 గంటలకు బ్రహ్మోత్సవాలలో సహకరించిన వివిధ సేవా సమితుల సభ్యులకు సేవా సమితి సభ్యులచే సన్మానం యాజ్ఞికులకు, వేద పండితులకు, పారాయణ దారులకు , ఆలయ స్వాములకు, సిబ్బందికి శ్రీ వారి ఉత్సవ సమితి సభ్యులచే సన్మానం తో బ్రహ్మోత్సవాలు ముగింపు ఈ బ్రహ్మోత్స వాలు శ్రీ గోవర్ధనం రాఘవాచారి బృదం చే అంగరంగ వైభవంగా జరిగాయి అశేష భక్తజన సందోహంతో వైభవంగా బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆలయ ఈ ఓ ఏలపాటి రత్నాకర్ రెడ్డి చైర్మన్ పరాశరం శ్రీనివాస చార్యులు పేర్కొన్నారు. ఇందులో సహకరించిన శ్రీ వారి ఉత్సవ సమితి సభ్యులకుఆలయం లోని వివిధ సేవా సమితి సభ్యులకు సహకరించిన భక్తులకు ధన్యవాదములు శ్రీ వారి ఉత్సవ సేవా సమితి అధ్యక్షులు, కార్యదర్శి లు కూడా ధన్యవాదములు తెలియజేశారు.

# అంకమ్మ తల్లి తిరునాళ్లకు కోమట్లగూడెం సిద్ధం

**- ఈనెల 1 నుండి 5 వరకు భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు**

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 1:**

జిల్లా పరిధిలోని చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవాలు మార్చి 1 నుండి 5 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.గత 28 సంవత్స రాలుగా సంప్రదాయబద్ధంగా జరుగుతున్న ఈ మహోత్సవాలు ప్రాంతీయ ఆధ్యాత్మిక వేడుకగా గుర్తింపు పొందాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామం మొత్తం ఉత్సవ శోభతో కళకళలాడనుంది. మహోత్సవాల తొలి రోజు మహాభిషేకం, ప్రత్యేక పూజలు, స్వామివారి ఊరేగింపు నిర్వహించబడతాయి. మార్చి 2న ఉదయం తీర్థప్రసాదం, అనంతరం అన్న దాన కార్యక్రమం, సాయంత్రం స్వామివారి కళ్యాణం ప్రధాన ఆకర్షణలుగా నిలవను న్నాయి. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, ప్రసాదం, పార్కింగ్ వంటి ఏర్పాట్లు చేపట్టినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. మార్చి 3న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పాటల పోటీలు నిర్వహించ బడతాయి. మార్చి 5న “డాన్స్ బేబీ డాన్స్” పోటీలు జరగనున్నాయి. పోటీల్లో విజేత లకు నగదు బహుమతులు ప్రదానం చేయ బడతాయి. పోటీల నిర్వహణకు అవులూరి రామిరెడ్డి, రాయల శ్రీను, వేముల జానకిరాములు సమన్వయ బాధ్యతలు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.




# సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను పక్కాగా అమలు చేయండి

**- నగర మేయర్ గుండు సుధారాణి.**

**- మట్టే వాడ వాటర్ ట్యాంక్ లో ఆకస్మిక తనిఖీలు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరం లో నీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను పక్కా గా అమలు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.వరంగల్ పరిధి లోగల మట్టే వాడ వాటర్ ట్యాంక్ లో ఆదివారం మేయర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికం గా తనిఖీలు చేపట్టి నీటి సరఫరా తీరు ను అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని,ఇందుకు అవసరమైన సిబ్బంది తో పాటు సామాగ్రిని అందుబాటు లో ఉంచుకుంటూ నిర్దేశించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం గా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం నీటి సరఫరా విధానాన్ని ప్రత్యక్షం గా తెలుసుకోవడానికి మేయర్ మట్టే వాడ తో పాటు ఎస్ సి కాలనీ ప్రాంతాల్లో నేరు గా పర్యటించి దెబ్బతిన్న వాల్వ్ లతో పాటు బోర్ వెల్ లకు వెంటనే మరమత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమం లో డి ఈ లు సతీష్ మొజామిల్ రవీందర్ వర్క్ ఇన్స్పెక్టర్ కంటేష్ తదితరులు పాల్గొన్నారు.



# దిమాస్టర్ మైండ్స్ స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్

**- పాల్గొన్న రామప్రభు**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఫిబ్రవరి 28 నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని ప్రగతి ఎంక్లేవ్, మియాపూర్ లోని “ది మాస్టర్ మైండ్స్ స్కూల్” వారు ప్రతి సంవత్సరం విద్యార్థుల ద్వారా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు.ఈ సంవత్సరం కూడా సైన్స్ ప్రదర్శన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అట్టేపల్లి రామప్రభు హాజరై విద్యార్థుల ప్రదర్శనలను సందర్శించి, వారి ప్రతిభను అభినందించి, ప్రోత్సాహకరమైన సందేశాన్ని అందించారు ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తమ సృజనాత్మకత, విజ్ఞానం మరియు ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తమ ఆలోచనలు, ప్రయోగాలు ప్రదర్శించేందుకు మంచి అవకాశం కల్పిస్తున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ ప్రదర్శనను వీక్షించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు కాలనీలోని ప్రముఖులు కూడా హాజరై పిల్లలను ప్రోత్సహించడం విశేషం.



# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశ ప్రగతి సాధ్యం

**- మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ), కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో గల మహారాజా గార్డెన్ లో డి ఎం ఎస్ మిత్ర పవర్ కేపీహెబీ వారు ఏర్పాటు చేస్తున్నటువంటి70+ ఉమెన్ ఇంట్రెప్రెనేర్స్ స్టాల్స్ మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్టాల్స్ వలన పేద ప్రజలకి, అదేవిధంగా ఏర్పాటు చేసినటువంటి మహిళా సోదరీ సోదరీమణులకు చాలా అభివృద్ధికి తోడ్పాటు జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా ఇలాంటి స్టాల్స్ ఎక్కడ ఏర్పాటు చేసినా శ్రీ ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వాళ్ళందరికీ కూడా సపోర్ట్ చేసే విధంగా రాబోయే రోజుల్లో అండగా ఉంటారని తెలియజేశారు.





# అమరవీరుల సంస్కరణ దినోత్సవం నిర్వహించిన ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు

**- దాసరి సుధాకర్ మాదిగ**

మాదిగ అమరవీరులకు నివాళి ఆదివారం నవాబుపేట్ మండల కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 1న తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్కరణ దినోత్సవం నిర్వహించడం జరిగింది ఎమ్మార్పీఎస్ నవపేట్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో మాదిగలు 30 సంవత్సరాల తర్వాత వర్గీకరణ సాధించుకున్న ఈ సాధనలో మాదిగ అమరవీరుల పాత్ర చాలా కీలకమైనదని వారు పేర్కొన్నారు నాయకులందరూ కలిసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పరిగి నియోజకవర్గ ఇన్చార్జ్ గుట్ట కింది రవికుమార్ మాదిగ పూడూరు మండలం అలాగే వికారాబాద్ మండలం ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ మాజీ సర్పంచ్ రత్నం డైరెక్టర్ అంజయ్య రిపోర్టర్ రత్నం ఆర్ ఆర్ ఆర్ రవీందర్ రెడ్డి చంద్రయ్య రాంచెంద్రయ్య శ్రీనివాస్ నర్సింలు దుర్గ ప్రసాద్ ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం మియాపూర్ డివిజన్ లో బి ఆర్ ఎస్ పార్టీ పాదయాత్ర

**మియాపూర్ నీలగిరి వార్త**

ఆదివారం రోజున పార్టీ శేర్లింగంపల్లి ఇంచార్జ్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచన మేరకు ఉమ్మడి మియాపూర్ డివిజన్ లో ప్రజా సమస్యల పై పరిష్కారం కొరకు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అందరు కలసి నడిగడ్డ తండా లోని సేవాలాల్ మహారాజ్ గుడివద్ద పూజా కార్యక్రమం నిర్వహించి పాదయాత్ర మొదలు పెట్టడం జరిగింది. ఈసందర్భంగా గమనించిన ముఖ్య సమస్యలు రోడ్లు, ఓపెన్ డ్రైనేజ్ లైన్ వీటితో పాటు బస్తీ దవాఖానలో మౌలిక సదుపాయాల లోపం గమనించటం జరిగింది. ముఖ్యంగా చెత్త విపరీతంగా పేరుకుపోవడం జరిగింది దాని వల్ల పిల్లల ఆరోగ్యం పాడవుతుంది అని స్థానిక వాపోయారు.ఈకార్యక్రమంలో బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్, కలిదిండి రోజా, గోపరాజు శ్రీనివాసరావు, శివరాజ్, కాసాని శ్రీధర్, శ్రీనన్న, జహంగీర్, కృష్ణా నాయక్ ,సంతోషరెడ్డి, రాజు వడ్డేరాజ్, రవి,తిరుపతి నాయక్, గోపాల్ నాయక్, నర్సింగ్, వంశీ, సుధాకర్, రాజేష్, శ్రీశైలం, వరలక్ష్మి, రమేష్, హనుమంత్, శ్రీను, చందు వర్మ, తదితరులు పాల్గొనడం జరిగింది.



## కుత్బుల్లాపూర్ లో మాదిగ అమరవీరుల దినోత్సవం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్ :**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సూరారం మెయిన్ రోడ్డు ఎమ్మార్పీఎస్ జెండా ఆవరణలో మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ ఘనంగా నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ మాదిగ అమరవీరులు ప్రాణత్యాగం వృధా కాలేదు వారి ఆశయ సాధనలో 30 ఏళ్ల సుదీర్ఘ అలుపెరగని పోరాటం వల్ల పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించి పెట్టడం జరిగిందన్నారు.అలాగే ప్రజా సమస్యలు ఎలాంటి ఉన్న ముందుండే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తామని తెలియజేశారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంఘీ మహేష్ మాదిగ కనుమూరి కుర్మయ్య మాదిగ గడ్డం కురుమయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## కె.యం.ప్రతాప్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కుతుబ్ షాహి మసీద్ కమిటీ సభ్యులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, కుతుబ్ షాహి మసీద్ (అహ్లె సున్నత్వాల్ జమ్మత్) నూతన కమిటీ వారు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కె.యం.ప్రతాప్ ని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ వారికిశుభాకాంక్షలను తెలియజేశారు ప్రతాప్ అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు.కుతుబ్షాహీ మసీద్ నూతన కమిటీ సభ్యులు సభ్యులందరినీ కలుపుకొని పోవాలన్నారు. అందరి అభిప్రాయాలను తీసుకొని మసీదును అభివృద్ధి పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుతుబ్షాహీ మసీద్ (అహ్లె సున్నత్వాల్ జమ్మత్) నూతన కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్, ఉపాధ్యక్షులు మమ్మద్ ముజీబ్, సయ్యద్ షమీముల్లా, ప్రధాన కార్యదర్శి ఫారూఖ్ షేక్, కోశాధికారి మమ్మద్ రియాజ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ లియాకత్ అలీ,మసీద్ కమిటీ సభ్యులు షేక్ రఫీ ఉల్లా, మమ్మద్ అహ్మద్, మహ్మద్ ఆసిఫ్, మమ్మద్ మెహమూద్, మమ్మద్ షాబాజ్, మహమ్మద్ ఫర్మాన్, తదితరులు పాల్గొన్నారు.



## ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా చేపట్టిన దాడులు ప్రపంచ శాంతికి ముప్పు

### - సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ), కుత్బుల్లాపూర్ :**



ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా చేపట్టిన దాడులను భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తీవ్రంగా ఖండిస్తోందనిసీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు.మధ్యప్రాచ్య ప్రాంతంలో శాంతి భద్రతలను భంగం కలిగించే విధంగా సామ్రాజ్యవాద శక్తులు వ్యవహరించడం ప్రపంచ శాంతికి తీవ్రమైన ముప్పుగా మారుతోందన్నారు.ఇరాన్ సార్వభౌ మాధికారాన్ని ఉల్లంఘిస్తూ ఇజ్రాయిల్, అమెరికా దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం అని అన్నారు . ఈ దాడుల వల్ల అమాయక ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. సమస్యలను సైనిక దాడుల ద్వారా కాకుండా దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధోన్మాదాన్ని ప్రోత్స హిస్తున్న అమెరికా, ఇజ్రాయిల్ చర్యలను ఐక్యరాజ్యసమితి తక్షణమే ఖండించి జోక్యం చేసుకోవాలి. భారత ప్రభుత్వం కూడా స్పష్టమైన వైఖరి తీసుకుని శాంతి పరిరక్షణకు కృషి చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది.శాంతి, సౌహార్దం, ప్రజల జీవన హక్కుల కోసం పోరాడే శక్తులన్నీ ఈ దాడులకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలవాలని పిలుపునిస్తున్నాం అని అన్నారు.

## మయూరి నగర్ చాయ్ చర్చ కార్యక్రమం

### - పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**మియాపూర్ నీలగిరి వార్త**

మయూరి నగర్ డివిజన్ లక్ష్మీ ఇంపీరియ గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్ ఓనర్స్ తో చాయ్ చర్చ ప్రోగ్రామ్ తంగెళ్ళ శివగారి, నరసింహరాజు ల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎం.పి కొండా విశ్వేశ్వర రెడ్డి , శేరిలింగంపల్లి బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ మాణిక్యం , నల్లూరి పట్టాభిరామ్ ,నాగుల్ పటేల్ , మియాపూర్ డివిజన్ ఇంచార్జ్ ఆకుల లక్ష్మణ్ , రాఘవేంద్ర రావు , మన్యం , సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో లో పాల్గొన్నారు.ఈ చాయ్ చర్చ ప్రోగ్రామ్ లో స్థానిక సమస్యలు, కేంద్ర ప్రభుత్వం పెట్టిన పతకాలు అవగాహన సదస్సు, అపార్ట్మెంట్ వాసుల సమస్యలు గురించి ఈ చర్చలో మాట్లాడారు.




# శ్రీలంక లోని శక్తి పీఠం క్షేత్రం నుంచి మట్టి తీసుకురావడానికి ముందుకొచ్చిన ఆలయ దాత శ్రీ జనగామ రాజు

### - 4 వ తేదీ పౌర్ణమి తర్వాత నుంచి ఆలయంలో పనులు ప్రారంభించాలని నిర్ణయంలి - విరాళాల కోసం దాతలను కలిసి విజ్ఞప్తి చేయాలని తీర్మానం

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నిధుల కొరత వల్ల గత 45 రోజులుగా నిలిచిపోయిన పనులను తిరిగి పౌర్ణమి తర్వాత ప్రారంభించాలని ఆదివారం జరిగిన ఆలయ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. విరాళాల కోసం దాతలను, భక్తులను ప్రత్యేకంగా సంప్రదించి విరాళాలు ఇచ్చే విధంగా విజ్ఞప్తులు చేయాలని నిర్ణయించడమైనది. ఆలయ మండపంలో ఏర్పాటు చేయనున్న అష్టాదశ శక్తి పీఠాలకు సంబంధించిన అమ్మవారి విగ్రహాల ఏర్పాటు కోసం ప్రసిద్ధ శక్తి పీఠాల క్షేత్రాల నుంచి పవిత్రమైన మట్టిని తీసుకువచ్చే ఇక్కడ ఏర్పాటు చేయనున్న అమ్మవారి విగ్రహాలలో మిళితం చేయాలని వేద పండితుల సూచనల మేరకు కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా శ్రీలంక దేశంలో ఉన్న మొదటి శక్తిపీఠం శ్రీ శాంకరీ దేవి అమ్మవారి క్షేత్రం నుంచి పవిత్రమైన మట్టిని తీసుకొచ్చేందుకు ఆలయ దాత జనగామ రాజు ముందుకు వచ్చారు. ఆలయ వేద పండితుడు శ్రీ సంజీవ్ దేశ్ పాండే తో కలిసి శ్రీలంక కు బయలు దేరేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎవరైనా భక్తులు కానీ



దాతలు కానీ ప్రసిద్ధ శక్తి పీఠాల క్షేత్రాల దర్శనం కోసం వెళ్లి ఉంటే అక్కడి నుండి పవిత్రమైన మట్టిని తీసుకొని వచ్చి ఇక్కడి ఆలయ వేద పండితులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి తమ శక్తి కొలది విరాళాలు అందించి ఆలయం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి .

# వికారాబాద్ లో వివిఐపి ల పర్యటనల దృశ్య ట్రాఫిక్ మళ్లింపు

### - జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

రేపు వికారాబాద్ పట్టణం లోని అనంతగిరి ప్రాంతాల్లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర ప్రముఖులు పర్యటించనున్న నేపథ్యంలో, శాంతిభద్రతలు ట్రాఫిక్ నిర్వహణను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా, వికారాబాద్ నుండి తాండూర్‌కు అనంతగిరి గుట్ట మార్గంగా వెళ్లే వాహనాలకు, అలాగే తాండూర్ నుండి వికారాబాద్‌కు అనంతగిరి గుట్ట మార్గంగా వచ్చే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గలు అయినా బుగ్గ రామలింగేశ్వర స్వామి రోడ్డు మెరినాట్స్ మీదుగా జైదుపల్లి కి వెళ్ళే రోడ్డు ద్వారా రాకపోకలు జరపాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది. అదే విధంగా, ఎస్ ఏ పి కాలేజీలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యార్థం, వారిని తీసుకురావడంతీసుకెళ్లే వాహనాల కోసం కాలేజ్ ప్రాంగణం బయట ప్రత్యేక పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ పోలీసుల ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ డైవర్షన్లను గమనించి పోలీస్ అధికారులకు సహకరించాలని, భద్రతా సూచనలను పాటించాలని జిల్లా ఎస్పీ తెలిపినారు. ట్రాఫిక్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.




# కూకట్ పల్లిలో బి ఆర్ ఎస్ పార్టీ కీ భారీ షాక్

### - కూకట్పల్లి నియోజకవర్గంలోని బోయిన్ పల్లి డివిజన్లో భారీ రాజకీయ ప్రకంపనలు..

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

బోయిన్ పల్లి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్ శివానంద్ ఆదివారం రోజు వందలాది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో నమ్మకం కోల్పోవడం అలాగే ఆ పార్టీలో అంతర్గత కలహాలు పెరిగి అనిశ్చితి నెలకొనడంతో సరైన నాయకత్వం లేకపోవడం వల్ల నాయకులకు కార్యకర్తలకు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడం వల్ల దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలపడుతుండడం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల హృదయాలను గెలుచుకోవడం అలాగే జరుగుతున్న ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతుండడం చూసి పార్టీకి ఆకర్షితులై భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం అహర్నిశలు పని చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని..... ఇప్పటికే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరచడంలో మొదటి స్థానంలో ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, నాగిరెడ్డి, దండు గల యాదగిరి, షేరీ సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రమేష్,రాజేందర్ ,అస్లాం, అశోక్ ,మల్లికార్జున, శ్రీరాములు,లక్ష్మయ్య, మేకల రమేష్ ,కుక్కల రమేష్, పుష్ప రెడ్డి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా రామ ప్రభు అద్వర్యంలో కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ 240 డివిజన్‌లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10 గంటలకు ప్రగతినగర్‌లోని రాధా మాధవ్ అపార్ట్మెంట్స్ వద్ద మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు న్యూప్రశాంత్ నగర్‌లో కూడా మహిళల కోసం వివిధ వినోదాత్మక పోటీలు నిర్వహించబడ్డాయి. ÷ నిర్వహించిన ఆటలు మ్యూజికల్ చైర్స్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్,ఫిల్లింగ్ ఆఫ్ వాటర్ బాటిల్స్,టగ్ ఆఫ్ వార్ తదితర వినోదాత్మక ఆటలు,ప్రతి పోటీలో మొదటి స్థానం గెలుచుకున్న వారికి రూ.5,000 వర్త్ బహుమతి ప్రకటించారు.÷ రెండవ స్థానం గెలుచుకున్న వారికి రూ.3,000 వర్త్ బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు.÷ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు పార్టిసిపేషన్ గిఫ్ట్ కూడా ఇవ్వనున్నట్లు తెలియజేశారు.బహుమతుల ప్రదానం కార్యక్రమం మార్చి 7 లేదా 8 తేదీల్లో ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్‌లో ముఖ్య అతిథుల సమక్షంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో రాధామాధవ్, ప్రగతినగర్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్ కాలనీల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు ఈ కార్యక్రమాలు ఎంతో ఆహ్లాదకరంగా, స్ట్రెస్ ఫ్రీగా ఉన్నాయని పేర్కొంటూ ఇలాంటి




కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని అభిలాషించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, ఈ ఆటల పోటీల్లో కూడా తమ ప్రతిభను చాటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రవంలో అట్టేపల్లి రామ ప్రభు, అట్టేపల్లి కుటుంబ సభ్యులు, ఏఆర్పి టీమ్ మరియు ఆయా కాలనీల మహిళలు పాల్గొన్నారు.

# నిజాంపేట్ సర్కిల్‌లో రోడ్ల మరమ్మతులు తక్షణమే చేయాలి

### - ఆకుల సతీష్ టీం డిమాండ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ), కుత్బుల్లాపూర్ :**

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారుల దుస్థితిపై ఆకుల సతీష్ టీం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నిజాంపేట్ నుండి బాచుపల్లి, బాచుపల్లి నుండి ప్రగతినగర్, ప్రగతినగర్ నుండి జేఎన్టీయూ వరకు ఉన్న మెయిన్ రోడ్లలో దాదాపు 50 నుండి 100 ప్రాంతాల్లో భారీ గుంతలు ఏర్పడి ఉద్యోగస్తులు, వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో నిజాంపేట్ భవ్యసానంద్ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. వందల కోట్లు ఖర్చు చేసినప్పటికీ కనీసం ప్రధాన రహదారులను సైతం మరమ్మతు చేయకపోవడం డిప్యూటీ కమిషనర్ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు.తక్షణమే నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని రోడ్ల గుంతలను పూడ్చి, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా కాలనీలలో రోడ్ల పరిస్థితి అయితే ఎక్కడ చూసిన గుంతల మయమే అని, ప్రజలు కుంతల వల్ల వాహనాల మీద నుంచి పడిపోతున్న అధికారులు చీమకుట్టినట్టు కూడా లేదని,అలాగే మౌలిక వసతుల కల్పనలో విఫలమైన నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్‌ను తక్షణమే బదిలీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే అధికారిని నియమించాలని కోరారు.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిజాంపేట్ సర్కిల్‌ను కలిపినప్పటికీ పారిశుద్ధ్యం, డ్రైనేజ్ సమస్యలు,



గుర్రం డెక్క, మురికి నీరు, దోమల విస్తృతి, గుంతల రోడ్లు వంటి అనేక ప్రజా సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షణ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్, వినయ్, సువాసిని శక్తి, శశి, హనుమయ్య, మురళి, ప్రసాద్, పాండు, సతీష్, ఎల్ల స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహానగరాలకు దీటుగా హర్ష గ్రానైట్స్ ప్రారంభం అభినందనీయం

- సామాన్య మధ్యతరగతి ప్రజలకు ధరలను అందుబాటులో ఉంచాలి
- సూర్యాపేటలో హర్ష గ్రానైట్స్ ప్రారంభించిన ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇండ్ల నిర్మాణాలు చేసే వారి అభిరుచి మేరకు మహానగరాలకు దీటుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో హర్ష గ్రానైట్స్ ప్రారంభించు కోవడం అభినందనీయమని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన హర్ష గ్రానైట్స్ మార్బుల్స్ టైల్స్ షోరూం గోదామును వారు ప్రారంభించి మాట్లాడారు. దాదాపు 150 రకాలతో మహానగరాలకు దీటుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో మార్బుల్స్ టైల్స్ షో రూమ్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా స్క్వేర్ ఫీట్ రూ 33నుంచి 133వరకు లభిస్తుందని అన్నారు. నిర్వాహకులకు నాగోల్ లో టైల్స్ వ్యాపారం ఉండడంతో సూర్యాపేటలో కూడా ఉండాలని ఆలోచనతో, స్థానికులకు ట్రాన్స్ పోర్ట్ ఇబ్బందిని నివారించేందుకు సూర్యాపేట లో షోరూం గోదాం ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అతిపెద్ద విస్తీర్ణంలో అందరి అభిరుచి మేరకు హర్ష గ్రానైట్ మార్బుల్ టేల్స్ షోరూం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, స్థానిక కౌన్సిలర్ నాగుల వాసు, మాజి కౌన్సిలర్ వేముల కొండ పద్మ, రావుల రాంబాబు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగ రాజు, సర్పంచ్ భూక్య రాజు నాయక్, నిర్వాహకులు శేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, ఎంపి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



# కౌన్సిలర్ జహీర్ ని సన్మానించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పిఆర్ టియు ఉపాధ్యాయ కుటుంబానికి చెందిన జహీర్ 16వ వార్డు కౌన్సిలర్గా గెలుపొందిన సందర్భంగా ఆదివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి ఆయనను సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కౌన్సిలర్ జహీర్ ,పిఆర్ టి యు మండల శాఖ అధ్యక్షుడు బషీర్ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ జాహీర్ మాట్లాడుతూ 16వ వార్డు ప్రజలు వివిధ ఉపాధ్యాయ సంఘాలు, యూనియన్ నాయకులు తనకు ఎంతగానో సహకరించారని అన్నారు. వారందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ, సమన్వయంతో పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.వార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ నిధుల కింద నిధులు మంజూరు చేసి వార్డు అభివృద్ధి కి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ జహీర్ కి మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లాలో పిఆర్టియు సంఘ భవనం ఏర్పాటు అంశాన్ని స్థానిక పెద్దలు, ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి తో పాటు నూతన మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఉద్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జయ పాఠశాలలో ఘనంగా జరిగిన సైన్స్ఫెయిర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఆదివారం నాడు జయ స్కూల్ నందు జరిగిన సైన్స్ ఫేర్ జయ సృష్టి 2026 ను సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. జయ సృష్టిని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను, శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందిం చగలుగుతున్నామని కరస్పాండెంట్ జయవేణు గోపాల్ తెలిపారు. జయ పాఠశాలలో ఆదివారం సైన్స్ ఫెయిర్ను జయ సృష్టి 2026 పేరుతో ఘనంగా నిర్వహించారు. సంస్కృతి సాంప్రదా యాలను తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులనుచేసిన డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్ , పిఎస్-ఎల్విసి- 33,37 నమూనాలు , నానోట్యూబ్ నమూనా, సోలార్ ఎనర్జీ, యుద్ధ ట్యాంక్, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్డ్ బైరిమోట్ మరియు ఫుడ్కోర్టు, స్పేస్రూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెడికల్ క్యాంప్లో తల్లి దండ్రులు తమ పరీక్షలు చేయించుకొని తమ పిల్లల్ని డాక్టర్లుగా చూసి ఎంతో ఆనందించారు. ఈ ప్రదర్శ నలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘీక శాస్త్ర మరియు జీవశాస్త్రాలలోని విషయాల అనువర్తనాలను సులువుగా అర్థం అయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను డైరెక్టర్లు జెల్లా పద్మ , బింగి జ్యోతి లు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








# కృషి ఉంటే విజయం సాధ్యమే

## సాయి రిత్విక్ను అభినందించిన కుకూడాల కవిత

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ప్రజ్ఞ ఇన్స్టిట్యూట్ విద్యార్థి నారమోని సాయి రిత్విక్ సాధించిన అద్భుత విజయానికి గాను ఇన్స్టిట్యూట్ యాజమాన్యం విద్యార్థినీని ఆదివారం ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య, నిరంతర కృషితోనే ఈ విజయం సాధ్యమైందని అన్నారు.ప్రజ్ఞ ఇన్స్టిట్యూట్ నిర్వాహకురాలు కుకూడాల కవిత సాయి రిత్విక్ను ప్రత్యేకంగా అభినందించారు. రిత్విక్ ప్రతిభను కొనియాడుతూ, విద్యార్థికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు లక్ష్యశుద్ధితో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె ఈ సందర్భంగా విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.రిత్విక్ సాధించిన ఈ విజయం ఇన్స్టిట్యూట్కు గర్వకారణమని, భవిష్యత్తులో విద్యార్థి మరిన్ని ఉన్నత విజయాలు సాధించి, సమాజానికి సేవ చేయాలని కుకూడాల కవిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని రిత్విక్కు అభినందనలు తెలియజేశారు.




# మేం చిన్ననాడు చదువుకునేటప్పుడు బడిలో కులాల గురించి తెలియదు

- అన్ని కులాల వాళ్ళం ఒకే బడిలో చదువుకునేవాళ్ళం
- ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**మునుగోడు, నీలగిరి వార్తా ప్రతినిధి, మార్చి 01:**

మేము చదువుకునే రోజులలో పాఠశాలలు కులాలు లేవని అన్ని అన్ని కులాలు కలిసి ఒకేప్రభుత్వ పాఠశాలలో చదువుకునేవారమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్సీ నెల్లికట్టి సత్యం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి రైతులకు వ్యవసాయ ఆర్థిక పరికరాలు అందజేశారు. అనంతరం మునుగోడులో ని దుబ్బ కాలువ రోడ్డులో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ భూమిపూజ చేసారు అనంతరం అందరితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో 2500 మంది విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం చేసుకోవడం శుభపరిణామంఅని తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో 79 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభించడం జరిగిందని వీటిలో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు చదువుకోబోతున్నారు అని వారు తెలిపారు. గత ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసిందిని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చిందని ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోందని రాబోయే రెండు సంవత్సరాలలో ఈ స్కూలు నిర్మాణం పూర్తి అవుతుందని గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసింది అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు కట్టబెట్టిందని ఆయన ఆరోపించారు.నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్ అని నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించేది నల్లగొండ అని అన్నారు.



# ఐద్వాలో చేరండి.. సమస్యలపై పోరాడండి!

- ఐద్వాసభ్యత్వాలనుప్రారంభించిన
- ఐద్వారాష్ట్రకమిటీసభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 01**

మునగాల:మహిళలహక్కుల పరిరక్షణకు,సమస్యల పరిష్కారానికి ఐద్వా అండగా ఉంటుందని ఆసంఘం రాష్ట్ర కమిటీసభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి, పేర్కొన్నారు. ఆదివారం నర్సింహులగూడెంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ,దేశంలో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నా ప్రభుత్వంని యంత్రించలేకపోతోందని,విమర్శించారు.బాధ్యతాయుతంగా ఐద్వాసభ్యత్వం స్వీకరించి, మహిళాసాధికారతకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలని ఆమె పిలుపునిచ్చారు.



# మాదిగ అమరుల ప్రాణ త్యాగాల ఫలితంగా నేడు సాధించిన,ఏబిసిడి వర్గీకరణ ఫలాలు

- ఘనంగా ఎమ్మార్పీఎస్ మునగాల మండలకమిటీ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: మార్చి 01**

మునగాల:మండలకేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం రాత్రి ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘనంగా మాదిగ అమరులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 ఏళ్ళు సుదీర్ఘ అలుపెరగని ఎమ్మార్పీఎస్ ఉద్యమపోరాటంతో ఎంతోమంది మాదిగ అమరులు అసువులు భాషారని,వారిప్రాణత్యాగాల ఫలితంగానే నేడు మనం అనుభవిస్తున్న వర్గీకరణ ఫలాలు అని, మనం విద్యాపరంగా, రాజకీయపరంగా, ప్రతి రంగంలో కూడా ఎస్సీ వర్గీకరణ ఫలాలను, భవిష్యత్ తరాలు కూడా అనుభవిస్తున్నామని, దీనికి కారణం మాదిగ అమరులే అని, ప్రతి సంవత్సరం మార్చి ఒకటి నా మాదిగ అమరుల దినోత్సవంగా జరుపుకోవడం,అసువులు బాసిన అమరులకుఘననివాళులర్పించుకోవడం జీవితాంతం ప్రతి మాదిగ జాతి బిడ్డ బాధ్యతఅని తెలిపారు. ఈకార్యక్రమంలోమాదిగఅమరులకుపూలమాలవేసి , అమరులఆత్మ శాంతి కొరకు మౌనం పాటించినివాళులర్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య, ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల ఉపాధ్యక్షులు మొలుగూరి వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లేపల్లి మారయ్య, పల్లేటి విజయ్, లంజపల్లి వెంకటేశ్వర్లు, గద్దల వీరబాబు, గద్దల శివకృష్ణ, గద్దల గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# కస్తూర్బా పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్ బడుగు చంద్రశేఖర్

**మునుగోడు, నీలగిరి వార్త ప్రతినిధి ,మార్చి 01:**

నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఉపాధ్యాయుడునిగా మారి ఓ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు గణితం పాఠాలు బోధించాడు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. కాసేపు పాఠాలు బోధించారు. పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థినిలు కష్టపడి శ్రద్ధగా చదువుకొని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన సూచించారు. ముందుగా పాఠశాలలోని స్టోర్ రూమ్ను వంట గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు సిద్ధం చేసిన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాలలో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానన్నారు. ఆయన వంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఇంచార్జ్ తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ ఉపవాసదీక్షలు విజయవంతం కావాలి ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చ్ 01**

మునగాల:ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఆకాంక్షించారు. ఆదివారం పట్టణంలోని సాలార్‌జంగ్‌పేటలో విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు షేక్ బాలేమియా నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని, సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘంరాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య కూడా పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్లు షేక్ మదర్, ఖాజా భాయ్, బొల్లు రాంబాబు, ధనమూర్తి, క్షేత్రయ్య, శోభన్,ప్రసాద్, భాస్కర్, సాలయ్య, షేక్ ఖాసిం,తదితరులు పాల్గొన్నారు.



# 44 ఏళ్ల తర్వాత నేస్తాల కలయిక ఘనంగా1981-82 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 01**

మునగాల:నాలుగు దశాబ్దాల క్రితం విడిపోయిన పూర్వ విద్యార్థులు మళ్ళీ కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయ ఆలింగనాలతో మురిసిపోయారు. 1981– 82 కోదాడ జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కోదాడ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లాగ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ ల అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో పాత రోజులను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు సందడిగా గడిపారు. చదువుకున్న నాటి అల్లరి, స్నేహం ఇప్పటికీ తమ మనసుల్లో పదిలంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు.నేటి యాంత్రిక జీవనంలో పాత స్నేహితులను కలుసుకోవడం మనసుకి ఎంతో ఉల్లాసాన్ని ఇస్తుందన్నారు. స్నేహితుల మధ్యఉన్న ఈఅనుబంధం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.



# రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే పేదల ఇళ్ల కూల్చివేత

రేవంత్ సర్కార్‌ది ప్రజా ప్రభుత్వం కాదు..
ప్రజా వ్యతిరేక ప్రభుత్వం.
ఖమ్మంలో గడ్డపార రాజ్యం..
అర్ధరాత్రి పూట అమానుషంగా పేదల గెంటివేత!
కోర్టు ఆదేశాలు బేఖాతరు..
4000 మంది పోలీసులతో పేదల గుడిసెలపై దౌర్జన్యం.
మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ధ్వజం.

**ఖమ్మం, బ్యూరో నీలగిరివార్త:**

రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వెలుగుమట్ల ప్రాంతంలో ఆశ్రయం కోల్పోయిన భూదాన బాధితులను ఆయన పరామర్శించారు. న్యాయస్థానం ఆదేశాలను ఖాతరు చేయకుండా తెల్లవారుజామున భారీ బలగాలతో చిన్నారులు, వృద్ధులు అని చూడకుండా పేదలను వీధిన పడేయడం దారుణమని మండిపడ్డారు. బాధితులందరికీ అక్కడే నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు తమ గోడును రామచంద్రరావు ముందు వెళ్లబోసుకున్నారు. గత వారం రోజుల నుంచి ఖమ్మంలో భూదాన యజ్ఞ సంస్థ నిర్వాసితుల ఆక్రందన యావత్తు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలోని భూ కొలత సంఖ్య నూట నలభై ఏడు, నూట నలభై ఎనిమిది, నూట నలభై తొమ్మిది భూముల్లో గత పదిహేను సంవత్సరాలుగా దాదాపు ఆరు వందల పేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పద్దెనిమిది వందల మందికి పైగా నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ పైసా పైసా కూడబెట్టుకుని వంద గజాల చొప్పున స్థలాన్ని ఏర్పాటు చేసుకుని చిన్నపాటి గుడిసెలు నిర్మించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస కనికరం లేకుండా ఆ ఇళ్లను నేలమట్టం చేసిందని రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానం యథాతథ స్థితి కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయలేదని ఆరోపించారు. ఆ పత్రాలు అసలైనవి కావని కుంటి సాకులు చెబుతూ పేదల ఇళ్లపై భారీ యంత్రాలను ప్రయోగించారని మండిపడ్డారు.

అనంతరం ఖమ్మం నగరంలోని అంబేడ్కర్ భవనంలో తలదాచుకున్న బాధిత కుటుంబాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరామర్శించారు. ఈ కష్టకాలంలో వారికి భారతీయ జనతా పార్టీ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పక్కనే జాతీయ రహదారి రావడం వల్ల భూమి విలువ పెరిగిందని, అధికార వర్గాలకు అత్యంత సన్నిహితులైన స్థిరాస్తి వ్యాపారులకు ఆ భూములను కట్టబెట్టేందుకే దాడులు చేశారని విమర్శించారు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నాలుగు వేల మంది భద్రతా బలగాలతో దౌర్జన్యంగా నిరుపేదల గూడు చెదరగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీలు, వృద్ధులు, పసిపిల్లలు, రోగులు అని కూడా చూడకుండా, ఉజ్వల భవిష్యత్తు కోసం పుస్తకాలు చదువుకుంటున్న విద్యార్థులను సైతం అమానుషంగా లాగి బయటపడేశారని ధ్వజమెత్తారు.పేదలు తమ రెక్కల కష్టంతో కొనుగోలు చేసుకున్న నిత్యావసర వస్తువులు, బియ్యం బస్తాలు, కాయగూరలు, పప్పు దినుసులు, పిల్లల చదువుల పుస్తకాలు అన్నీ శిథిలాల కింద కలిసిపోయాయని విచారం వ్యక్తం చేశారు. కనీసం ఆ వస్తువులను బయటకు తీసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా వ్యవహరించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో గునపం పట్టుకుని ఏ ఇల్లు కనిపిస్తే ఆ ఇల్లు





కూలగొడుతున్నారని రామచంద్రరావు దుయ్యబట్టారు. ఇది ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం ఏమాత్రం కాదని, పూర్తిగా ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాల పక్షాన నిలబడుతుందని ఉద్ఘాటించారు. బాధితులకు అదే స్థలంలో వంద గజాల చొప్పున స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే తన సొంత ఖర్చులతో వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. భవిష్యత్తులో స్థానిక ప్రజలతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా ఇంచార్జ్ బద్ద మహిపాల్ రెడ్డి, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఉప్పర్ల శారద, గల్లా సత్యనారాయణ , శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వీరవల్లి రాజేష్, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, దొడ్డ అరుణ, రజినీ రెడ్డి, కుమిలి శ్రీనివాస్, రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, ఏలూరి నాగేశ్వరరావు, నీరుకొండ ఉషారాణి, పమ్మీ అనిత కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి, రామనేని మనీ , నకిరేకంటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిధుల కోసం కృషి చేస్తా రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

- నరసింహులగూడెం గ్రామపెద్దలు కుంచం నర్సయ్య కు సన్మానం
- హైదరాబాద్ లో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య,తో భేటీ అయినా నర్సింహులగూడెం గ్రామ పెద్దలు కుంచం నరసయ్య బృందం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 01**

మునగాల:మండలపరిధిలోని నరసింహులగూడెం గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంకోసం సహకరించాలని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య,ను గ్రామ పెద్దలు కుంచం నర్సయ్య, కోరారు.తెలంగాణ ప్రజాప్రతినిధుల ద్వారా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఆర్.కృష్ణయ్య హామీఇచ్చారు.ఇవాళ హైదరాబాద్ విద్యానగర్ బీసీ భవన్ లో ఎం.పీ.ఆర్.కృష్ణయ్య,నునరసింహులగూడెంగ్రామస్తులు,గౌడసంఘంతోకలిశారు.ఈసందర ్భంగా గ్రామపెద్దలు కుంచం,నర్సయ్య మాట్లాడుతూ,గ్రామాభివృద్ధి నిధుల సమీకరణకు ఆర్. కృష్ణయ్య ద్వారాకృషి చేస్తున్నామనితెలిపారు.ఇతరరాజ్యసభసభ్యులతో మాట్లాడి కమ్యూనిటీ భవన్, బీ.సీ.సంక్షేమ బిల్డింగ్ కట్టేందుకు తనవంతు నిధులుఅందిస్తానని ఎంపీ ఆర్ కృష్ణయ్య, హామీఇచ్చారు,ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జి.హనుమంతరావు, పెద్ది నాగరాజు గౌడ్ , భీముడుగౌడ్ , శ్రీహరిగౌడ్, పాండు గౌడ్ , గోపి గౌడ్ ,శ్రీకాంత్ గౌడ్,వీరబాబు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన స్పోర్ట్స్ అసోసియేషన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం కోసం ప్రజల ఆశీర్వాదంతో ఇటీవల నూతనంగా ఎన్నికై మున్సిపల్ పీఠాన్ని అధిరోహించిన పున్న శైలజ వెంకటేశ్వర్లను దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవరకొండ పట్టణ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడా కళాకారులను ప్రోత్సహిస్తుందని అన్నారు. స్పోర్ట్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను సతి సమేతంగా ఆశీర్వధించిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో నీలగిరివార్త: మార్చి 01**

ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండా కి చెందిన బానోత్ సత్యనారాయణ & ప్రమీల దంపతుల కుమారుడు పృథ్విరాజ్ & దివ్య ల వివాహ రిసెప్షన్ కే బి అర్ నగర్ లోని వంశీ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు పాల్గొని నూతన వధూవరులు ఇద్దరినీ ఆశీర్వదించి నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దంపతులు .



# గురుదాస్ బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరం

## - ఎస్ఎస్ వీఏబికెవి కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్

**ఖమ్మం, మార్చి 1:**

సంత్ శిరోమణి గురు రవి దాస్ బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని సామాజిక సమరతా వేదిక అఖిల భారత కళావిభాగం (ఎస్ఎస్ వీఏబికెవి) కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. రవి దాస్ 650 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఖమ్మంలో సామాజిక సమరతా వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ను ప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం కమిటీ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ సమానత్వం మానవత్వం అనే అంశాలపై దేశ ప్రజలకు అనేక బోధనలు చేశారన్నారు. ఆయన ఆనాడే కుల మతాలకు అతీతమైన సమాజం నిర్మించాలని తన బోధనల ద్వారా ప్రజల్లోకి వెళ్లారన్నారు. ప్రజలందరూ సమానంగా జీవించాలని లక్ష్యంతో జీవనం సాగించాలన్నారు తన బోధనల ద్వారా జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారన్నారు. ఆనాటి ఆయన చేసిన బోధనలు మతాలకు అతీతమైన సమాజం అవసరమని ఆ దిశగా ప్రజలు ఆలోచించి నేటి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. మనిషిని మనిషిగా గౌరవించే వ్యవస్థ కావాలని సంత్ కోరుకున్నారన్నారు. సంత్ శిరోమణి గురు రవిదాస్ జీవితం



సామాజిక న్యాయం సోదర భావం సేవా భావానికి ప్రతీకగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరతా వేదిక రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యలమందుల మధు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపి, ఎర్ర రమేష్, తిరుమల తిరుపతి దేవస్థానం జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి, పెరుగు రమణ యాదవ్ దితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల కోతుల సమస్య కు పరిష్కారం...!

## 200 కోతుల ను పట్టించిన సర్పంచ్ సుజాత

**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో గత 15 ఏళ్ల నుంచి కోతుల తో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు ప్రస్తుత సర్పంచ్ క సమస్య కు పరిష్కారం చూపారు. నేలకొండపల్లి మండలం లోని సుర్దేపల్లి గ్రామం లో కోతుల వలన మొక్కజొన్న, చెరుకు ఇతర వంటలను ధ్వంసం చేయటం ఇళ్లలో మామిడి చెట్ల తో పాటు ఇతర తినే పండ్లును తెంపి వేయటం ఇళ్లలో చోరబడి అన్నం కోసం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ప్రజల ఇబ్బందులను గమనించిన సర్పంచ్ గరిడేపల్లి సుజాత అదివారం కోతుల ను పట్టించారు. మొత్తం 200 కోతుల ను పట్టించి.. ఇల్లందు ఆటవీ ప్రాంతం కు తరలించారు. గ్రామంలో కోతుల సమస్య లేకుండా పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు 15 ఏళ్ల పడుతున్న ఇబ్బంది ని పరిష్కారం చేసిన సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి రామారావు తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# వెలుగుమట్ల బాధితుల సేవలో బీఆర్ఎస్

## - వరుసగా నాలుగో రోజు భోజనాలు - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఔదార్యం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 1:**

నగర శివారు వెలుగుమట్లలోని భూదాన్ భూమిలో ఇల్లు కోల్పోయిన బాధితులకు బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు వరసగా 4వ రోజు బీఆర్ఎస్ పార్టీ బాధితులకు భోజనాలను సమకూర్చింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం వెలుగుమట్ల బాధితులకు అన్నదానం చేశారు. పునరావస కేంద్రాల్లో తలదాచుకుంటున్న తమకు కనీస సదుపాయాలు కూడా కల్పించడం లేదని బాధితులు వాపోతున్నారు. ఈ తరుణంలో బీఆర్ఎస్ పార్టీ ముందుకు వచ్చి సమయానికి భోజనాలు, మంచినీళ్లు అందిస్తూ అండగా ఉంటున్నారని అభినందిస్తున్నారు. వెలుగుమట్ల బాధితులకు కనీస సదుపాయాలే కాకుండా.. న్యాయపరమైన సహకారాన్ని కూడా అందజేస్తామని టిఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు. బాధితులు అధైర్యపడకుండా ఉండాలని భరోసా కల్పించారు. తమకు నాలుగు రోజుల నుంచి దగ్గరుండి భోజనాలు, మంచినీళ్లు అందజేస్తూ అండగా ఉంటున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు బాధితులు జేజేలు పలికారు.
ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర పిఎ సయ్యద్ ఇస్మాయిల్, బీఆర్ఎస్ నేతలు పగడాల నరేందర్, ఆసిఫ్, బురాన్, రవన్న



యూత్ సభ్యులు నానబాల హరీష్, వరాల గణేష్, సాయి, రాజేష్, జగదీష్, తాళ్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పధకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లండి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామరందర్రావు ను కలిసిన నాయకులు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లానేలకొండపల్లి మండలం కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలల్లో కి' తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సూచించారు..జిల్లా పర్యటన సందర్భంగా ఆదివారం నేలకొండపల్లి మండల బీజేపీ నాయకులు ఆయన కలిశారు. ఘనంగా సన్మానించారు. సభ్యత్వ నమోదు లో నేలకొండపల్లి మండలం ముందుండటం తో మండల కమిటీ ప్రత్యేకంగా అభినందించారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. కేంద్ర పదకాల పై ప్రతీ ఇంటికి వెళ్లి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, నాయకులు, భువనాసి దుర్గారావు, మల్లెబోయిన గోవిందరావు కందరబోయిన గోపి, మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, మూడు రమేష్, తొగాటి నాగచారీ, తంగెళ్ల సతీష్, అల్లు కృష్ణారావు, తేజావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం

## - ప్రముఖ సాహితీవేత్త ముప్పా శ్రీనివాసరావు
## - వైభవంగా 'అక్షరాలతోవ' 8వ వార్షికోత్సవ వేడుకలు
## -కథ, కవిత, వక్తృత్వ పోటీల విజేతలకు పురస్కారాల ప్రదానం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 1 :**

సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం చేస్తుందని ప్రముఖ సాహితీవేత్త ముప్పా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'అక్షరాలతోవ' సాహితీ సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవం ఖమ్మం లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం 'అక్షరాలతోవ' నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత కథలు, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని, జూలూరుపాడు మండలం పాపకొల్లు ఉన్నత పాఠశాల విద్యార్థి గార్లపాటి కృష్ణ మనోహర్ రచించిన 'ప్రకృతి సాయం' కథల పుస్తకాన్ని ముప్పా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఎనిమిది ఏండ్లుగా అక్షరాలతోవ సాహితీసేవ చేయడం అభినందనీయమన్నారు. ఏటేటా పోటీలు నిర్వహిస్తూ కవులను, రచయితలను ప్రోత్సహిస్తున్న అక్షరాలతోవను అభినందిస్తున్నానన్నారు. విద్యార్థులలో సాహితీ బీజాలు నాటడం, వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించడం, బాల సాహిత్యం పట్ల అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్కున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. పోటీలు నిర్వహించడమే కాదు, విజేతలైన కవుల, రచయితల రచనలను ఏటేటా పుస్తకంగా వెలువరించడం గొప్ప విషయంగా భావిస్తున్నానన్నారు. సమాజ వికాసానికి అక్షరాలతోవ చేస్తున్న సాహితీ సేవకు సాహితీవేత్తలందరూ ప్రోత్సాహం అందించాలన్నారు. అనంతరం ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద మాట్లాడుతూ... కవిత్రయం చేస్తున్న సాహితీ సేవను అభినంస్తున్నానని, వారికి ప్రోత్సాహంగా తానెప్పుడూ ఉంటానని పేర్కొన్నారు. పరిశ సీతారత్నం ట్రస్టు వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సాహితీ సేవ చేస్తున్న నిర్వాహకులను అభినందిస్తున్నానన్నారు. మునుముందు కూడా వారికి తన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ప్రముఖ కథా రచయిత మంత్రిప్రగడ శ్రీనివాసరావు



మాట్లాడుతూ.. అక్షరాలతోవ ద్వారా ఎంతోమంది కవులు గుర్తింపు పొందారని, వారిలో తానొకరినని పేర్కొన్నారు. ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మి, బాల సాహితీవేత్త సయ్యద్ షఫీ, పొత్తూరి సీతారామారావు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ప్రసంగించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల విజేతలైన ఎనుగంటి వేణుగోపాల్, పొత్తూరు సీతారామరాజు, డాక్టర్ జడ సుబ్బారావు, మంత్రిప్రగడ శ్రీనివాసరావు లకు అక్షరాలతోవ నగదు పురస్కారాన్ని అందించారు. ఆదివారం అక్షరాభిషేకం పేరుతో వారం వారం నిర్వహించిన కవితా పోటీల విజేతలను ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా.. పలు పాఠశాలల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు. జిల్లాలో కళా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న కళాకారులు, గాయకులు మూసా, పాగి వెంకన్న, మొగిలి గుణకర్, కెవి చారి, నాగసాయి, మోదుగు గోవింద్, సదానందం, స్వప్నలకు మెమోంటో అందజేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ప్రముఖ కవులు దిలావర్, పోతగాని సత్యనారాయణ, కన్నెగంటి వెంకటయ్య, గద్దపాటి శ్రీనివాస్, ఐనాల సైదులు, ధరణికోట రమేష్, ఎం.వి రమణ, దేవయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోండ్రు బ్రహ్మం, రేళ్ళ శ్రీనివాస్, పెద్దోజు నరేష్, ఇబ్రహీం నిర్గుణ్, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంఘం జేఏసీ రాష్ట్ర కో -చైర్మన్ గా తోట హరీష్

## - ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి కార్పొరేషన్ చైర్మన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ ఉద్యమకారుల సమావేశం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ సమావేశం తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డా.,పిడమర్తి రవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని, ప్రతినెల పింఛన్, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నూతన కమిటీ చైర్మన్ గా డా.,చిర్ర రాజు గౌడ్ (కే.యూ) కో - చైర్మన్ గా తోట హరీష్ ని ఏకగ్రీవంగా ప్రకటించారు,రాష్ట్ర అధ్యక్షులుగా ఎండల ప్రదీప్ (టి.యూ),కన్వీనర్ గా యం.డి రహీమ్ (ఓ.యూ) ను ఏకగ్రీవంగా పెడమర్తి రవి ప్రకటించడం జరిగింది, అదే విధంగా కార్మిక సంఘం, మహిళా సంఘం, గో బ్యాక్ మార్వాడి సంఘం,రాష్ట్ర కమిటీలను ప్రకటించడం జరిగింది.



# ఈద్గా అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## - రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.
## - మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్లు చాహత్ బాజ్ పాయ్, డాక్టర్ సత్య శారద లతో కలిసి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్ పరిధి జెమినీ థియేటర్ సమీపంలోని ఈద్గాలో చేపట్టిన అభివృద్ధి పనులను రంజాన్ పర్వదినానికి ముందే పూర్తి చేయాలని రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.
ఆదివారం వరంగల్ ఎంజీఎం సర్కిల్ లో శిశు సంరక్షణ ప్రతిబింబించే విధంగా 35 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్రతిమను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా మత్వాడ ఈద్గాలో కోటి రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయ్, డాక్టర్ సత్య శారద లతో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యే విధంగా మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని సూచించారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గత రంజాన్ పర్వదినానికి ముందు



ముస్లిం పెద్దలు కోరిన విధంగా మట్వాడ, ఎల్బీనగర్ ఈద్గాలలో అభివృద్ధి పనులను తీసుకువచ్చామని అన్నారు. ఈద్గాలో అభివృద్ధి పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పనులు తొందరగా పూర్తి కావాలని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుకున్న తేదీలోగా పనులను పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు అభివృద్ధి సంక్షేమాలకు ముందడుగు వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల దార్శనికత ఫలించిన సందర్భం

## ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ టన్ను గెలలు ధర 21,546
## 15,024 మంది రైతులకు 2 కోట్ల అదనపు ఆదాయం

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త**

.మంత్రి తుమ్మల పై హర్షం వ్యక్తం చేస్తున్న ఆయిల్ ఫామ్ రైతులు.నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు బాటలు వేసిన మార్గదర్శి.లక్షలాది రైతుల కుటుంబాల తలరాత మారేలా ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ.పది లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ లక్ష్యం

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వరంగల్ నగరంలోని 12, 33వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభించిన

- మంత్రి కొండ సురేఖ మేయర్ గుండు సుధారాణి కలెక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని జిడబ్ల్యుఎంసి పరిధిలోని 12, 33వ డివిజన్లలో నూతన నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలసి మంత్రి శ్రీమతి కొండా సురేఖముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.దేశాయిపేట్ తుమ్మలకుంట లబ్ధిదారులైన ఆడెపు కల్పన ప్రవీణ్ కుమార్,దంపతులకు, పెరకవాడలోని నరహరిశెట్టి రమాదేవి కుటుంబ సభ్యులకు మంత్రి నూతన వస్త్రాలను అందజేసి అభినందించారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్ అందించేందుకు ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ పరీక్ష కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగింది.గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, గ్రూప్4, ఆర్ఆర్‌బి, బ్యాంకింగ్ పోటీ పరీక్షలకు శిక్షణ కోసం ఈ పరీక్ష నిర్వహించగా, మెరిట్ ఆధారంగా 100 మందిని ఎంపిక చేయనున్నారు.పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్‌గా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి బాధ్యతలు నిర్వర్తించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ హనుమకొండ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ బి. నిర్మల పర్యవేక్షణలో పరీక్ష సజావుగా పూర్తైంది.



# 40వ డివిజన్ లో కోటి నలభై లక్షలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

- మంత్రి కొండ సురేఖ, మేయర్ గుండు సుధారాణి కలెక్టర్ డాక్టర్ సత్య శారద, స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం బల్దియా పరిధి 40 వ డివిజన్ లో స్టాంప్ డ్యూటీ నిధులు కోటి 40 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించనున్న సిసి రోడ్డు, ఉర్స్ స్మశాన వాటిక, అసంపూర్తిగా ఉన్న గౌడ సంఘం, మైనార్టీ కమ్యూనిటీ హాల్ పనులకు, నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ., స్థానిక కార్పొరేటర్ మారుపల్ల రవి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**వరంగల్, మార్చి1, నీలగిరి వార్త**

వరంగల్ లోని కొత్త వాడ శ్రీ చైతన్య పాఠశాల లో భారతరత్న సివి రామన్ జయంతి సందర్భంగా శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వారి వారి ఇంటి దగ్గర వివిధ రకాల తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను వరంగల్ ట్రాఫిక్ సీఐ సుజాత, పాఠశాల ప్రిన్సిపాల్ హారిక జ్యోతి ని వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రదర్శనను విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించి తయారు చేసిన విధానం మనకు ఉపయోగపడే విధానం గురించి అడిగి తెలుసు కున్నారు విద్యార్థులు తాము తయారుచేసిన ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐ సుజాత మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చిన్నతనం నుండి సైన్స్ పట్ల మంచి అవగాహన ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలని బాల్యం నుండే దేశానికి సమాజానికి ఉపయోగపడే యంత్రాలు తయారుచేసి శాస్త్రవేత్తగా ఎదగాలని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ వరంగల్ ట్రాఫిక్ ఎస్ఐ రామా రావు, డీన్ రాజు , ఆర్ ఐ మనోహర్, ప్రైమరీ ఇంచార్జ్ జయశ్రీ కోఆర్డినేటర్స్ అలేఖ్య తిరుమల్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సమయం ఇవ్వకుండా ఇల్లు కూల్చడం దారుణం

- కుల వివక్షతకు పసిపాప బలి అమానుషం
- రాజేష్ లాక్అప్ డేత్ పై విచారణ చేయించాలి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 1:**

ఇందిరమ్మ రాజ్యమని , పేదల ప్రభుత్వ మని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగుమట్లలో సమయం ఇవ్వకుండా తెల్లవారుజామునే పేదల ఇల్లు కూల్చడం దారుణమని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం వెలుగుమట్ల భూదాన బాధితులను పరామర్శించిన అనంతరం సంఘం జిల్లా కార్యాలయంతో మీడియాతో మాట్లాడారు. భూదాన భూములు అంటే పేదల భూములనీ అలాంటి భూముల నుండి పేదలను ఇల్లు కూల్చి , అక్కడి నుండి గెంటి వేయడం బాధాకరమన్నారు. ఆ పేదలకు అక్కడే డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లా లోని కుమ్మెర గ్రామంలో గల మల్లన్న జాతర ఒక చిన్నారి నుంచి వేసిన కుల వివక్షతపై, అందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అగ్రవర్ణాల కారణంగా వ్యవస్థ వారికి వెన్నుదన్నుగా నిలిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియే , ప్రభుత్వ ఉద్యోగం , ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లాకప్ డెత్ గురైన రాజేష్ కుటుంబం ను కూడా ఆదుకోవటంతో పాటు ఈ విషయంపై సమగ్ర విచారణ చేపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూల్చివేతలు తప్ప నిర్మాణాలు లేవని , నియంతృత్వం తప్ప ప్రజాస్వామ్య కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితులు ఇలాగే ఉంటే గత ప్రభుత్వానికి పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కే. స్పందన , జిల్లా ఉపాధ్యక్షురాలు భూక్య జ్యోతి ,జిల్లా కార్యదర్శి జర్పుల సుభద్ర , జిల్లా సహాయ కార్యదర్శి బి. త్రివేణి, నాయకులు నల్ల నాగమణి, ప్రమీల, ఝాన్సీ ,విజయ ,లక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.



# వెలుగుమట్లలో భగ్గుమన్న భూదాన బాధితులు

- అధికారుల తీరుపై జాతీయ ఎస్టీ కమిషన్ ఫైర్!
- జాగలు మాకే కావాలి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వద్దు
- కన్నీరుమున్నీరవుతున్న బాధితులు
- ప్రభుత్వ అధికారులపై బాధితుల ఆగ్రహం- వ్యవస్థపై నమ్మకం కోల్పోయిన బాధితులు
- అధికారులకు హుస్సేన్ నాయక్ సీరియస్ వార్నింగ్.

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి1.**

నగర పరిధిలోని కలెక్టరేట్ సమీపంలో గల వెలుగమట్ల ప్రాంతంలో భూదాన బాధితుల ఆవేదన కట్టలు తెంచుకుంది. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పర్యటన సందర్భంగా బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. స్థానిక అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వ్యవస్థపైనే తమకు నమ్మకం పోయిందని ఆవేదన వ్యక్తం చేయడం అక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. బాధితుల కన్నీటి గాథలు విన్న హుస్సేన్ నాయక్, అధికారుల సమన్వయ లోపాన్ని, నిర్లక్ష్యాన్ని తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. బాధితులు తమకు కనీసం తినడానికి తిండి, త్రాగడానికి నీరు కూడా అందించడం లేదని హుస్సేన్ నాయక్ ముందు కన్నీరుమున్నీరయ్యారు. అధికారులు మాత్రం తాము రెండున్నరకే భోజనాలు పెడుతున్నామని బుకాయించే ప్రయత్నం చేయగా, బాధితులు ఆ వాదనను తీవ్రంగా ఖండించారు. కేవలం ఉన్నవారికే భోజనాలు అందుతున్నాయని, పేదలకు న్యాయం జరగడం లేదని వారు ఆరోపించారు. కనీసం చంటి పిల్లలకు పాలు కూడా దొరకని దయనీయ పరిస్థితి అక్కడ నెలకొందని ఒక మహిళా బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు. బాధితులు తాత్కాలికంగా తలదాచుకుంటున్న అంబేద్కర్ భవన్‌ను కూడా ఖాళీ చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని, దీనితో తాము రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని వారు వాపోయారు. ప్రభుత్వం, ఎంఆర్ఓ, కలెక్టర్ల తీరుపై బాధితులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వారి వల్ల తమకు ఎలాంటి న్యాయం జరగదనే నిర్వేదంలో మునిగిపోయారు. పదేళ్ల క్రితం తాము ఇక్కడికి వచ్చామని, ఇప్పుడు తమకు ప్రభుత్వం ఇస్తానంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఏమాత్రం వద్దని బాధితులు తేల్చి చెప్పారు. తమ సొంత జాగలు మాత్రమే తమకు తిరిగి ఇచ్చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారుల వేధింపులు, అన్యాయాన్ని తట్టుకోలేక కొంతమంది బాధితులైతే ఏకంగా భార్యాభర్తలు ఇద్దరూ ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి నెట్టబడ్డామని తమ ఆవేదనను వెళ్లగక్కారు.పరిస్థితి తీవ్రతను, బాధితుల ఆక్రందనలను ప్రత్యక్షంగా చూసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అధికారులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బాధితులకు వెంటనే భోజనాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను గట్టిగా ఆదేశించారు. బాధితులు చెబుతున్న సమస్యలకు, అధికారులు ఇస్తున్న సమాధానాలకు మధ్య ఎలాంటి పొంతన లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, దొంగల సత్యనారాయణ, పివి రమేష్, నున్న రవికుమార్,పుల్లారావు యాదవ్, రవి రాథోడ్, వీరవెల్లి రాజేష్, దొడ్డ అరుణ, శ్యాం రాథోడ్, జ్వాల నరసింహారావు, ఏలూరు నాగేశ్వరరావు, అత్తి విజయ రెడ్డి, ఒకదాని రామకృష్ణ , జాటోత్ మధు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# భూధాన భూముల్లోనే పేదలకు ఇళ్ళు కట్టించాలి

- కూల్చివేతకి ముగ్గురు మంత్రులే బాధ్యత వహించాలి
- భూధాన భూములను రెవెన్యూ ఏలా స్వాధీనం చేసుకుంటుంది
- పేదలకు న్యాయం చేయకపోతే ...
- సిపిఎం ఆందోళనలు ఉధృతం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి1:**

ప్రభుత్వం కూల్చి వేసిన ఇండ్లు ఉన్న భూధాన భూములు విషయంలో మంత్రి తుమ్మల వ్యాఖ్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇళ్ల కూల్చివేత కి జిల్లా కి చెందిన ముగ్గురు మంత్రులే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడుతూ మంత్రి తుమ్మల చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని విమర్శించారు. భూధాన భూములు విలువైనవని పేర్కొనడం సరైనది కాదని అన్నారు. భూధాన భూములు దానం చేసిన వారు పేదల కోసమే దానం ఇచ్చారని గుర్తు చేశారు. 1965, భూదాన యజ్ఞ బోర్డు చట్టం కూడా ఈ భూములు పేదలకే ఇవ్వాలని చెపుతున్నదని ఆయన అన్నారు. అవి విలువ ఎక్కువున్నా, తక్కువున్నా పేదలకే చెందుతాయని ఆయన తెలిపారు. చట్టాన్ని పక్కన పెట్టి "విలువైన భూములు" అనే పేరుతో పేదలను అక్కడి నుంచి వెళ్లగొట్టడం చట్ట ఉల్లంఘనతో సమానమని స్పష్టం చేశారు. 147, 148, 149 సర్వే నంబర్లలో ఉన్న భూముల్లో పేదలకు అక్కడికక్కడే పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూధాన భూముల్లో ఇళ్లు కోల్పోయిన పేదలను చీలదీసి, బెదిరించి నష్టం కలిగించేలా అధికారులు వ్యవహరిస్తున్నా రని ఆరోపించారు. వారికి షెల్టర్ గా ప్రస్తుతం కేటాయించిన అంబేద్కర్ భవన్, టిటిడిసి భవనాలకు వాడుకొనే నీళ్ళు కూడా బంద్ చేశారు. అక్కడ వృద్ధులు, చంటి పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు నరకం అనుభవిస్తున్నారని అన్నారు. గుట్టలలో ఇళ్లు వేసుకుని నివసిస్తున్న వారు అంతా పేదలేనని, వారికి న్యాయం చేయాలని కోరారు. వారిని స్వంత గ్రామాలకు పంపాలని మండల రెవిన్యూ అధికారులతో వత్తిడి చేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. పునరావాస కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఈ విషయంపై నైతిక బాధ్యత వహించాలని అన్నారు. భూధాన యజ్ఞం భూములను రెవెన్యూ శాఖ ఎలా స్వాధీనం చేసుకుంటుందని ప్రశ్నించారు. 147, 148, 149 సర్వే నెంబర్ల లోని ఈ భూధాన భూముల్లో ఈ పేదలకు నాటి చైర్మన్ రాజేందర్ రెడ్డి స్వయంగా పట్టాలు ఇచ్చానని చెప్పారని గుర్తుచేశారు. ఇళ్లు నిర్మించి ఇవ్వకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, బండి రమేష్, భూక్యా వీరభద్రం, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# బ్యాంకు సెలవులు మార్చి 2026 పూర్తి వివరాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మార్చి 2026లో బ్యాంక్ సేవలను వినియోగించే కస్టమర్లు ముందుగానే తమ ఆర్థిక లావాదేవీలను ప్రణాళిక చేసుకోవడం అవసరం. ఈ నెలలో ప్రధాన పండుగలు మరియు సాధారణ వారాంతపు సెలవులు కలిపి మొత్తం 11 రోజులు బ్యాంక్ బ్రాంచ్‌లు మూసివుండనున్నాయి.బిరిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన సెలవుల క్యాలెండర్ ప్రకారం రాష్ట్రాలవారీగా సెలవుల్లో స్వల్ప మార్పులు ఉంటాయి.ప్రధాన పండుగల సెలవులు:బిమార్చి 3 హోలీమార్చి 19 ఉగాదిమార్చి 20 లేదా 21 రంజాన్ (రాష్ట్రానుసారం)మార్చి 27 శ్రీరామనవమివారాంతపు సెలవులు:బిమార్చి 1, 8, 15, 22, 29 ఆదివారాలుబిమార్చి 14 రెండో శనివారంబిమార్చి 28 నాలుగో శనివారం ఈ విధంగా మొత్తం 11 రోజులపాటు బ్యాంక్ బ్రాంచ్ సేవలు నిలిచిపోతాయి. ముఖ్యంగా ఉగాది మరియు రంజాన్ పండుగలు వారాంతానికి సమీపంలో రావడంతో రెండు లాంగ్ వీకెండ్స్ ఏర్పడే అవకాశం ఉంది.అయితే బ్రాంచ్‌లు మూసివున్నప్పటికీ డిజిటల్ బ్యాంకింగ్ సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయి. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ ద్వారా డబ్బుల బదిలీలు, బిల్లుల చెల్లింపులు, ఖాతా వివరాల పరిశీలన చేయవచ్చు. ఏటీఎంలు సాధారణంగా పనిచేస్తాయి.చెక్ క్లియరింగ్, డిమాండ్ డ్రాఫ్ట్ జారీ, నగదు డిపాజిట్ వంటి కౌంటర్ సేవలు మాత్రం సెలవు రోజుల్లో అందుబాటులో ఉండవు. కాబట్టి అవసరమైన పనులను ముందుగానే పూర్తి చేసుకోవడం మంచిదని బ్యాంకు అధికారులు తెలియజేశారు.



# బడ్జెట్‌లో బీసీలకు జనాభా ప్రకారం నిధులు కేటాయించాలి

# డాక్టర్ కొండ దేవయ్య పటేల్ డిమాండ్

- రాబోయే రెండు రాజ్యసభ స్థానాలను బీసీలకే ఇవ్వాలి: సామాజిక న్యాయం పాటించాలని పొలాస నరేందర్ విజ్ఞప్తి
- బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి.. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి- రాజకీయ కోణంలో కాకుండా, రైతుల సంక్షేమం కోసమే 'రైతు భరోసా'ను త్వరగా అందించాలి
- బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలి: బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర నేతల ధ్వజం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి జనాభా దామాషాన నిధులు కేటాయించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సంఘం ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కామారెడ్డి బహిరంగ సభలో ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ. 20,000 కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలను బీసీల కోసం వెచ్చించాలని గుర్తు చేశారు.

కుర్చీ లాక్కునే స్థితి నుండి చేయూతనిచ్చే వరకు:
అంతరించిపోతున్న కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకురావాలని కొండ దేవయ్య పటేల్ కోరారు. బీసీ కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు తగిన నిధులు కేటాయించి, 80 శాతం సబ్సిడీతో రుణాలను అందించి వెనుకబడిన తరగతుల ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు. అలాగే, విద్యార్థులకు భారంగా మారిన రూ. 8,500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే బడ్జెట్‌లో కేటాయించి విడుదల చేయాలని ఆయన స్పష్టం చేశారు.

**రాజ్యసభలో బీసీలకే ప్రాధాన్యం:**

రాష్ట్రం నుండి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల విషయంలో సామాజిక న్యాయం పాటించాలని ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ కోరారు. ప్రస్తుతం ఉన్న 7 గురు రాజ్యసభ సభ్యుల్లో కేవలం ఇద్దరు మాత్రమే బీసీలు ఉన్నారని, జనాభా నిష్పత్తి ప్రకారం మరో



ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించడం ద్వారానే రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతారని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 9న ఖాళీ అయ్యే స్థానాలను బీసీ బిడ్డలకే కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు.

**రైతు భరోసాపై జాప్యం తగదు:**

రైతు భరోసా పథకం అమలులో జరుగుతున్న జాప్యంపై పొలాస నరేందర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో రావాల్సిన పెట్టుబడి సాయం అందకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులే ఎక్కువగా నష్టపోతున్నారని, వారు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ పథకాన్ని రాజకీయ కోణంలో చూడకుండా, తక్షణమే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ నేతలు మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ గౌడ్ లు ప్రత్యేక చొరవ తీసుకుని బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా నేతలు కోరారు. ఈ సమావేశంలో బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర కార్యదర్శి పొలాస వాసు, జిల్లా ఉపాధ్యక్షులు చింతలకోటి రామస్వామి గౌడ్, కోశాధికారి కత్రోజు ప్రభాకర్, యువత ఉపాధ్యక్షులు పొలాస హరీష్ బాబు తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# బండపల్లి శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

- వేంకటేశ్వరుని సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలోని ప్రహల్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవ క్రతువులో పాల్గొన్న ఆయన, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు ఇచ్చట సర్పంచ్ మల్లేశం పాలకవర్గం సభ్యులు మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కు సన్మానం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

5వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ 9వ వార్డ్ రామతీర్థపు మాధవి రాజు 23 వార్డ్ బోనాల సాగరిక శివ 25 వ వార్డు కొక్కుల బాలకృష్ణ (రాజు) లకు సన్మానం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పద్మశాలి సంఘంలి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నారాల శేఖర్, 5వ వార్డ్ కౌన్సిలర్ వాసాల లావణ్య -శ్రీనివాస్, 25-వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ (రాజు) 9వ వార్డు కౌన్సిలర్ రామతీర్థం మాధవి -రాజు, 23వ వార్డు కౌన్సిలర్ బోనాల సాగరిక- శివ, గార్లను వేములవాడ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు అవధూత రజినీకాంత్ మరియు కార్యవర్గ సభ్యులు



పద్మశాలి కుల బాంధవులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఇచ్చట పద్మశాలి సంఘం సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ గోలి మమత సంతోష్ ను సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ గోలి మమతా సంతోష్ ను ఆదివారం వారి స్వగృహంలో వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ వాసవి రేణుక బసవ లింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండవ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన గోలి మమత సంతోష్ కు అభినందనలు తెలుపుతూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ ప్రజలకు మంచి చేయాలని సంకల్పంతో కౌన్సిలర్ గా పోటీ చేసి భారీ మెజార్టీతో విజయం సాధించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మరింత మంచి గుర్తింపు పొందాలని రాజకీయాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో విశ్వనాథం, సామా శ్రీధర్, లెంకలపల్లి శ్రీనివాస్, హరి, తదితరులు పాల్గొన్నారు.





# ప్రముఖ వ్యాపారవేత్త మొగిలిపల్లి శంకరయ్య గుప్త స్మారకార్థం ఘనంగా అన్నదానం

**నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి.**

ప్రముఖ వ్యాపారవేత్త, సమాజ సేవకులు దివంగత మొగిలిపల్లి శంకరయ్య గుప్త ద్వాదశ దినకర్మ (12వ రోజు)ను పురస్కరించుకుని ఆదివారం కామారెడ్డి పట్టణంలోని గాంధీ గంజ్ వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
శంకరయ్య గుప్త సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులు, హితైషులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గాంధీ గంజ్ ప్రాంతంలోని వ్యాపారులు, కూలీలు మరియు సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

- నివాళులు: కార్యక్రమ ప్రారంభంలో శంకరయ్య గుప్త చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.
- సేవా దృక్పథం: వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేయడమే కాకుండా, తోటివారికి సాయపడటంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారని స్థానిక ప్రముఖులు కొనియాడారు.




లి పాల్గొన్నవారు: ఈ అన్నదాన కార్యక్రమంలో శంకరయ్య గుప్త గారి కుటుంబ సభ్యులు, మిత్రులు మరియు స్థానిక వ్యాపార ప్రముఖులు పాల్గొని స్వయంగా వడ్డన చేశారు. శంకరయ్య గుప్త మరణం కామారెడ్డి వ్యాపార రంగానికి తీరని లోటని, ఆయన చూపిన సేవా మార్గం అందరికీ ఆదర్శనీయమని పలువురు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

# ఉద్యమం ఫీనిక్స్ పక్షి - బండి ప్రకాష్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ వేదికగా ఆదివారం మాజీ మావోయిస్టు బండి ప్రకాష్ మిత్రబృందం అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ బి జనక్ ప్రసాద్, రాష్ట్ర సాంస్కృతిక సలహా దారులు అంతడుపుల నాగరాజు, మాజీ మంత్రి బోడ జనార్దన్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సీనియర్ నేత వజీర్ సుల్తాన్, కార్మిక నాయకులు కెంగర్ల మల్లయ్య, కాంపల్లి సమ్మయ్యలు హాజరై బండి ప్రకాష్ అమృత దంపతులు, అప్పాసీ నారాయణ లక్ష్మీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి ప్రకాష్ మాట్లాడుతూ ఈరోజు తనకు ఇంతమంది ఆత్మీయులు ఉన్నారంటే ఆది విప్లవోద్యమం ఇచ్చిన గౌరవం అన్నారు. విప్లవోద్యమం లేకపోతే నేను ఎవ్వరిని అంటూ నేను మామూలు సాధారణ వ్యక్తిని అన్నారు. ఇంతమంది ఆత్మీయులను విప్లవ ఉద్యమం ఇచ్చింది గనుక చివరి వరకు విప్లవోద్యమం కోసం అంకితమై ఉంటానని అన్నారు. ఉద్యమానికి ఎంతో రుణపడి ఉంటానని అనారోగ్య సమస్యలతో బయటకు రావడం జరిగిందని స్పష్టం చేశారు. చివరి వరకు ప్రజల పక్షాన ఉండి ప్రజల కోసమే కోట్లాడుతానని, ప్రజల కోసమే జీవిస్తానని, ప్రజల కోసమే పని చేస్తానని అన్నారు. ఈ సమాజం అయితే మారుతుంది. సమాజం మారదు అని ఎవరైతే అంటున్నారో అది అవాస్తవం అని ఎందుకంటే సమాజం మారకపోతే ఈరోజు ఈ పరిస్థితిలో ఈ సమాజం ఉండేది కాదని, ఆదిమ సమాజంలో ఆకులు అలములు తింటూ, జంతువుల చర్మాలు కట్టుకొని బ్రతికేవాళ్ళం అన్నారు. ఈ సమాజంలో దోపిడీ, అసమానతలు, అణచివేత,



అన్యాయాలు ఉన్నంతకాలం మార్క్సిజం, మావోయిజం, లెనినిజం బ్రతికి ఉంటుందని ఇది ఒక ఈ సమాజానికి, భారతదేశానికి మాత్రమే పరిమితం కాదని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉద్యమం అన్నారు. ఈరోజు దేశంలో కొద్ది మంది ఉన్న వ్యక్తులను చంపి మావోయిజం అంతం చేశామని చెప్పేవాళ్ళు వాళ్ల ఆత్మ సంతృప్తి చెందుతున్నారని అది వాస్తవం కాదని అన్నారు. ఈరోజు పార్టీ చాలా నష్టపోయిందని అయినప్పటికీ కొత్త రూపం తీసుకుని, కొత్త పద్ధతుల్లో తిరిగి ప్రజల కోసం ప్రజల మధ్యకు వస్తుందని ప్రజల మధ్య ఉండి పని చేస్తామని, ఉద్యమం పనిచేస్తుందని నేను విశ్వసిస్తున్నానని అన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి!!

మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అమలు!!..

ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ!!

**నీలగిరి వార్త వనపర్తి జిల్లా ప్రతినిధి**


ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ దగ్గర ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం ప్రతి సంవత్సరము మార్చి 1న తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు మాదిగ గార్లు పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో మాదిగలు 30 సంవత్సరాల తర్వాత వర్గీకరణ సాధించుకున్నా ఈ సాధనలో మాదిగ అమరవీరుల పాత్ర చాలా కీలకమైనదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త,రాజారాం ప్రకాష్ మాదిగ ప్రజా వాగ్గాయకారుడు, మాట్లాడుతూ మాదిగ అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు నాయకులంతా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# వృద్ధురాలిని అక్కున చేర్చుకున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం వద్ద శనివారం రోజున సోలాపూర్ వాస్తవ్యులు లక్ష్మీబాయి 76 సంవత్సరాలు. షోలాపూర్ నుండి రాజన్న దర్శనానికి వచ్చి నేను ఇగ షోలాపూర్ వెళ్ళాను నాకు నా అన్నవారు ఎవరూ లేరు. నాకు ఇక్కడే ఆశ్రయం కల్పించండి అని హోమ్ గార్డ్ శైలజతో అనగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కు సమాచారం అందించడంతో అక్కడికి వెళ్లి వృద్ధురాలిని ఆటోలో పోలీసు స్టేషనుకు తరలించి అనంతరం వారి అనుమతితో అమ్మ అనాథ వృద్ధాశ్రమం ఓబులాపూర్ గడ్డం తిరుమల శ్రీనివాస్ ని పిలిపించి వృద్ధురాలిని వృద్ధాశ్రమం తరలించడం జరిగిందని, ట్రస్టు ద్వారా వృద్ధురాలికి చేద్దర్లు, చీరలు మరియు కొద్దీ నగదు అందించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రాంమోహన్, రైటర్ రమణారెడ్డి, హోంగార్డ్ శైలజ అమ్మ అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకులు గడ్డం శ్రీనివాస్ పాల్గొన్నారు.




Date: 01-03-2026

...anager
...ORPHAN OLD AGE HOME.
...puram of Thangallapalli Madal,
...na Sircilla Dist

Subject: Requisition for Handing Over old women for Care and Protection.

Sir/Madam,

With due respect, it is submitted that the old women, Laxmibahi ...m w/o Mahisayya, Age: 76 yrs, r/ o Siddharam of Solapur was found in ...stances requiring immediate care, protection, and rehabilitation.



# ఉద్యమ కళాకారుల సంఘీభావ సభ విజయవంతం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కరీంనగర్ లో ఉద్యమకారుల యొక్క ప్రభుత్వశీ నకు కృతజ్ఞతా ర్యాలీ అమర వీరుల స్థూపం నుండి ప్రారంభ మై పిలిమ్ భవన్ వరకు సాగింది. కళా కారులు ఆట పాటలతో రోడ్లు కిక్కిరిసి పోయాయి ఇట్టి వేలాది ఉద్యమకారులు ఉద్యమకళా కారులు వేలాది గా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా రాష్ట్ర అధ్యక్షులు చీమ. శ్రీనివాస రావు. ఉపాధ్యక్షులు జ్యోతి రెడ్డి రాష్ట్ర కళాకారుల అధ్యక్షులు యెల్ల. పోశెట్టి. రాష్ట్ర సలహాదారులు బొజ్జ కనకయ్య. ఉత్తర తెలంగాణ కార్యదర్శి. బొడ్డు రాములురాజన్న సిరిసిల్ల అధ్యక్షులు. వారాల దేవయ్య కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఉద్యమం కళా కారునికి గుర్తింపు కార్డు. నివాస స్థలం. హెల్త్ కార్డు తప్పకుండ ప్రతి ఉద్యమకారునికి అందె వరకు పోరాటం సాగుతుంది దీనికి ఉద్యమ కళాకారులు వీరొచి తంగా పోరాటం చేయాలి అని పిలుపు నిచ్చారు ఇట్టి సదస్సులో బోయినపల్లి. అధ్యక్షులు మొగిళోజి లక్ష్మిరాజాం కార్యదర్శి బిళ్ళ వెంకట నర్సయ్య. చందుర్తి మండల అధ్యక్షులు డోంగారి లక్ష్మిరాజాం.జిల్లా నాయకులు కనపర్తి హనుమన్లు. చిలుముల రమేష్. జిల్లా నాయకులు బుర్రి శంకరయ్య. ఆడెపు ప్రేమ్ చందు వేములవాడ దుర్గయ్య.కల్లెడ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.







# కార్తీక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ బిఆర్ఎస్ నాయకులు

శంషాబాద్. మార్చ్ 1. నీలగిరి వార్త

రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శంషాబాద్ నాయకులు ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఆదివారం ఉదయం కార్తీక్ రెడ్డి నివాస గృహానికి వెళ్లి శాలువా పూలమాలలతో ఆయనను ఘనంగా సన్మానించారు. భారీ గజమాలను క్రేన్ సహాయంతో ఆయన మెడలో వేసి సంబరాలు చేసుకున్నారు. కార్తీక్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆ పార్టీ నాయకులు కోనమల్ల శ్రీనివాస్. దేవరంపల్లి బుచ్చిరెడ్డి. మంచెర్ల శ్రీనివాస్. కొలను ప్రదీప్ రెడ్డి. దీపా మల్లేష్ .చిన్నగండు రాజేందర్. సల్వేంద్రి వెంకట్ రెడ్డి.గుంటి చేరణ్. తదితరులు ఉన్నారు.

# అణు పరీక్షల ధీశాలి వాజ్‌పేయి

## ఖమ్మం సభలో వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు

**కులం కంటే గుణమే మిన్న.. విలువల్లేని రాజకీయాలపై మాజీ ఉపరాష్ట్రపతి ఆవేదన**

**అమ్మను పరభాషలో పిలిస్తే శవంతో సమానం.. మాతృభాష ప్రాధాన్యతపై ఉద్ఘాటన**

**తక్షణ ఆహారంతో నిరంతర రోగాలు.. పాశ్చాత్య సంస్కృతిపై యువతకు దిశానిర్దేశం**

**క్రమశిక్షణే అత్యున్నత పదవులకు సోపానం.. తన రాజకీయ ప్రస్థానాన్ని నెమరువేసుకున్న వెంకయ్య నాయుడు.**


ఖమ్మం, బ్యూరో నీలగిరి వార్త

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని అద్భుతమైన వక్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన వాజ్‌పేయి శతజయంతి పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవుల కోసం పీఠాల కోసం వాజ్‌పేయి ఎప్పుడూ రాజీపడలేదని, ఓటమిని సైతం అత్యంత హుందాగా స్వీకరించిన గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతం అని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన మనసుతో దేశ సేవ చేయాలని ఆకాంక్షించిన గొప్ప నాయకుడు ఆయన అని ప్రశంసించారు. వాజ్‌పేయి హయాంలోనే దేశవ్యాప్తంగా స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ రహదారుల అనుసంధానం, సమాచార ప్రసార రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రపంచ దేశాల ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయకుండా రాజీలేని ధోరణితో పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్‌పేయి అని ఉద్ఘాటించారు. దేశంలో ఒకే విధానం ఉండాలనే శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కాశ్మీర్‌లో కల్పిస్తున్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ఒక గొప్ప చారిత్రక ఘట్టం అని అభివర్ణించారు. వాజ్‌పేయి పాలనా దక్షత, నిస్వార్థ సేవ నేటి తరానికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. గతంలో జనసంఘ్, కమ్యూనిస్ట్, కాంగ్రెస్, స్వతంత్ర పార్టీ వంటి రాజకీయ పక్షాలకు ఒక నిర్దిష్టమైన సిద్ధాంతం ఉండేదని, నేటి రాజకీయాల్లో ఆ సిద్ధాంతాలు పూర్తిగా లోపించాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కేవలం అవకాశవాదంతో పక్షాలు మారుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కులము కన్నా గుణము మిన్న అని స్పష్టం చేస్తూ రాజకీయాల్లో కులం, ధనం, మతం, నేరచరిత్ర ఆధారంగా కాకుండా నాయకుడి వ్యక్తిత్వం, సామర్థ్యం, యోగ్యత, ప్రవర్తన చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని సూచించారు. ప్రస్తుత ప్రసార మాధ్యమాలు కేవలం వివాదాలకు ఇస్తున్న ప్రాధాన్యత సమాజానికి మేలు చేసే మంచి విషయాలకు ఇవ్వడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. సమాజంలో మంచిని ప్రోత్సహించే బాధ్యత పత్రికలదే అని హితవు పలికారు. విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే దేశాన్ని అభివృద్ధి పథంలో



నడిపించగలవని ఆయన విశ్లేషించారు. ప్రతి ఇంట్లో పిల్లలు తప్పనిసరిగా మాతృభాషలోనే మాట్లాడాలని స్పష్టం చేశారు. పరభాషా పదమైన అమ్మను సూచించే ఆంగ్ల పదం వాడితే వస్తుప్రదర్శనశాలలో పెట్టే శవం అని అర్థం వస్తుందని, అమ్మ, నాన్న అని పిలవడంలో ఉన్న కమ్మదనం ఆంగ్ల పదాల్లో ఏమాత్రం లేదని చురకలంటించారు. ఇతర భాషలు నేర్చుకోవద్దు అనడం లేదని, ప్రాధాన్యత మాత్రం కచ్చితంగా ముందు మాతృభాషకే ఇవ్వాలని సూచించారు. మాతృభాష కళ్లు లాంటిదని, పరభాష కళ్లద్దాలు లాంటిదని విశ్లేషించారు. హిందుత్వం అంటే ఒక ఇరుకైన మతం కాదని, ఎవరినీ ద్వేషించని ఒక గొప్ప జీవన విధానం, అత్యంత విశాలమైన సంస్కృతి అని ఆయన వివరించారు. భారతదేశం ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యధిక వాటాను కలిగి ఉండి విశ్వగురువుగా వెలుగొందిందని, మన దేశం సుదీర్ఘ చరిత్రలో ఎప్పుడూ ఇతర దేశాలపై దండెత్తలేదని గుర్తు చేశారు. భారతీయ సనాతన ధర్మం సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కోరుకుంటుందని ఉద్ఘాటిం చారు. తాత్కాలిక రుచుల కోసం పాశ్చాత్య ఆహారపు అలవాట్లకు బానిసలైతే భవిష్యత్తులో నిరంతరం దీర్ఘకాలిక రోగాల బారిన పడక తప్పదని యువతను హెచ్చరించారు. తక్షణమే తయారయ్యే ఆహారం తింటే నిరంతర రోగాలు వస్తాయని, సహజసిద్ధమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. నిత్యం యోగా, సూర్య నమస్కారాలు చేయడం ద్వారా శారీరక ధారుడ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఆధునిక సాంకేతికత ఎంత పెరిగినా కృత్రిమ మేధస్సుకు మానవ మేధస్సు, భావోద్వేగాలు ఉండవని, దాని పరిమితులు తెలుసుకొని వాడుకోవాలని తెలిపారు. సమాచార సాంకేతికతను మానవళి అభివృద్ధి కోసం వాడుకోవాలి తప్ప వినాశనానికి కాదని స్పష్టం చేశారు. పిల్లలు దూరదర్శిని, చరవాణులు విపరీతంగా చూడటం వల్ల అనేక అనర్థాలు వస్తాయని, వాటి వాడకాన్ని కచ్చితంగా నియంత్రించాలని తల్లిదండ్రులకు సూచించారు. శారీరక శ్రమ లేకపోవడం వల్లే అనేక రుగ్మతలు దరిచేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.తన జీవితం ఒక సాధారణ రైతు కుటుంబం నుండి ప్రారంభమైందని, చిన్న వయసులో ఆటలు ఆడటానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖకు వెళ్ళడం ద్వారా తనలో క్రమశిక్షణ, దేశభక్తి మొలకెత్తాయని ఆయన తన గతాన్ని.నెమరువేసుకున్నారు. వాజ్‌పేయి, అద్వానీ లాంటి గొప్ప నాయకుల మార్గదర్శకత్వంలో పనిచేశానని తెలిపారు. సాధారణ రాజకీయ కార్యకర్త స్థాయి నుండి మంత్రిగా, జాతీయ అధ్యక్షుడిగా, అత్యున్నతమైన భారత ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించానంటే దానికి ప్రధాన కారణం కేవలం క్రమశిక్షణ, వ్యవస్థ అందించిన ప్రోత్సాహమే అని వినయంగా తెలియజేశారు. నిరంతరం నేర్చుకునే తపన ఉంటే ఎంతటి ఎత్తైనా







ఎదగవచ్చని, యువత కూడా అదే బాటలో నడవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పత్రికా విలేకరులు కూడా సమాజ హితం కోరే వార్తలు రాయాలని కోరారు. ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాన్ని ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపు రాజు రామచంద్రరావు మాట్లాడుతూ నేటి రాజకీయ వాతావరణంపై ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని అన్ని రాజకీయ పక్షాల నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వాజ్‌పేయి మాటలు, ప్రసంగాల స్ఫూర్తితో ఎంతో మంది యువత రాజకీయాల్లోకి, సాహిత్యంలోకి వచ్చారని తెలిపారు. నాడు దూరదర్శన్‌లో వాజ్‌పేయి ప్రసంగాలను ప్రజలు ఎంతో ఆసక్తిగా చూసేవారని గుర్తుచేశారు. ఒక ప్రతిపక్ష నాయకుడిగా, చట్టసభల సభ్యుడిగా, ప్రధానమంత్రిగా ఎలా ఉండాలో వాజ్‌పేయి దేశానికి చూపించారని రామచంద్రరావు కొనియాడారు. తాను శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైనప్పుడు సభలో అసభ్య పదజాలం వాడకూడదని, సభా వేదిక వద్దకు వెళ్లకూడదని వెంకయ్య నాయుడు, వి. రామారావు తనకు సూచించారని తెలిపారు. నేటి రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలకు బదులు బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభలలో వస్తువులు పగులగొట్టడం, బట్టలు చించుకోవడం లాంటివి చేస్తున్నారని, తెలంగాణలో ఈ బూతుల సంస్కృతి పోవాలని హితవు పలికారు. వాజ్‌పేయి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు కాశ్మీర్ సమస్యపై మాట్లాడేం దుకు ఆయనను ఐక్యరాజ్యసమితికి పంపడం మన దేశ ప్రజాస్వామ్య గొప్పతనానికి నిదర్శనం అని ప్రశంసించారు. వాజ్‌పేయి ఒక గొప్ప కవి అని, ఆయన రాసిన గీతాలను ప్రముఖ గాయకుడు జగ్జీత్ సింగ్ పాడారని గుర్తుచేశారు. కవితా సంకలనాన్ని తీసుకువచ్చిన ఖమ్మం వాసి వెంకటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. వాజ్పేయి శతజయంతి ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డి,లతోపాటు కార్యక్రమంలో సామాజిక సమరసత జాతీయ కళా విభాగం కన్వీనర్,రిటైర్డ్ ప్రొఫెసర్ అప్పల ప్రసాద్ జి, ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి , కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి భాస్కరరావు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవ సంస్థాన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మానం

## - 25-వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ (రాజు)

## - 5 వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ లకు సన్మానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని పద్మశాలి సేవ సంస్థాన్ ఆధ్వర్యంలో వేములవాడ 25-వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ (రాజు) 5 వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ కి సన్మానం చేయడం జరిగింది ఇచ్చట పద్మశాలి సేవ సంస్థాన్ అధ్యక్షుడు గెంట్యాల రమేష్ మరియు పాలకవర్గం ప్రధాన కార్యదర్శి కొప్పుల బాలరాజు ఉపాధ్యక్షుడు చిందం భగవాన్ క్యాషియర్ వేముల గంగాధర్ ప్రచార కార్యదర్శి చిలుక దేవదాసు కార్యవర్గ సభ్యులు రాజు సేవ సంస్థన్ వ్యవస్థాపకులు మాజీ అధ్యక్షుడు భవన ఋషి సభ్యులు మరియు బూర సదానందం పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.







# బాణాసంచాకు పోలీస్ అనుమతి తీసుకోవాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి పోలీస్ ల అనుమతి లేకుండా బాణాసంచా కొనుగోలు చేసినా, అమ్మినా, వాటిని నిల్వ చేసినా కఠిన చర్యలు వుంటాయని తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ హెచ్చరించారు. జిల్లాలో బాణాసంచా తయారీ కేంద్రాల వద్ద జరిగిన సంఘటనల దృష్ట్యా ప్రజల యొక్క రక్షణలో భాగంగా తాళ్లపూడి మండల ప్రజలను హెచ్చరించారు. అదేవిధంగా ఎవరైనా పండుగ సందర్భముగా కానీ మరియు ఇతర వ్యక్తిగత కార్యక్రమాలు సందర్భముగా గాని ఎవరైనా బాణాచంచా ఎక్కువ మొత్తంలో తెచ్చి కాల్చాలి అంటే తప్పనిసరిగా తాత్కాలిక లైసెన్స్ తీసుకుని తగు జాగ్రత్తలు పాటించవలెను. ఆ విధముగా కాకుండా ఎటువంటి అనుమతులు లేకుండా ఎటువంటి నిబంధనలు పాటించకుండా తీసుకుని వచ్చి వాటిని ఎక్కడపడితే అక్కడ ప్రమాద భరితముగా కాల్చినట్లు అయితే అటువంటి వ్యక్తులపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాబట్టి పండుగలు, ఉత్సవాలు మరియు వ్యక్తిగత ఫంక్షన్లు లో కూడా తాత్కాలిక లైసెన్స్ పర్మిషన్ తో మాత్రమే కాల్చవలెను. లేనట్లయితే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా



వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# కొవ్వూరు పట్టణంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం నమోదు కార్యక్రమం

- ప్రజల కోసం యువత కోసం
- మార్పు కోసం

**నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు నియోజవర్గం కొవ్వూరు పట్టణం లోని ప్రజలు జనసేన పార్టీ యొక్క సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని దీనివలన కలిగే ప్రయోజనాలను జనసేన పార్టీ కొవ్వూరు పట్టణ నాయకులు పోలిశెట్టి శివ వివరించారు.సభ్యత్వాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భరోసాతో పాటు పార్టీలో సముచిత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో బలమైన శక్తిగా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఉద్యమి సభ్యునిగా మీరు పార్టీ అధికారిక సభ్యునిగా గౌరవం మరియు గుర్తింపును పొందుతూ, పార్టీ నిర్మాణంలో ప్రత్యేక స్థానం కలుగుతుందని, సభలు, ర్యాలీలు, కార్యక్రమాల్లో ప్రత్యేక ప్రాధాన్యతతో ముందువరుసలో పాల్గొనే అవకాశం లభిస్తుందని,పార్టీ కమిటీల్లో కీలక బాధ్యతలు, నాయకత్వ హోదాలు పొందేందుకు సభ్యత్వం తప్పనిసరి కాబట్టి, నాయకులుగా ఎదిగేందుకు తొలి మెట్టు ఉంటుందని,అదనంగా నాయకత్వ శిక్షణ ద్వారా భవిష్యత్తు నాయకత్వానికి అవసరమైన ప్రొఫెషనల్ మార్గదర్శకత్వం అందుతుందని, అంతేకాకుండా, సభ్యులకు రూ.5,00,000 ప్రమాద బీమా సౌకర్యం ఉండటం వలన మీ కుటుంబానికి భరోసా మరియు భద్రత లభిస్తుందని తెలియజేశారు. ఇప్పుడే మీ సభ్యత్వం నమోదు కోసం కొవ్వూరు పట్టణం పరిధిలో మీ సాదక్ క్రియా వాలంటర్ పోలిశెట్టి శివ ను ఈ నంబరు ద్వారా 9550035111 సంప్రదించాలని తెలియజేశారు.



# పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న టిడిపి నాయకుడు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రైమరీ స్కూల్ నందు గతంలో ఇచ్చిన హామీను నెరవేస్తున్న జొన్న బాలకృష్ణ పాఠశాల ప్లేయర్ మీటింగ్ సమావేశం ఉపయోగించే స్టేజికి సీలింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీని నెరవేర్చిన టిడిపి కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జొన్న బాలకృష్ణ పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలోఆర్గనైజింగ్ డైరెక్టర్ చౌటుపల్లి వీర్రాజు కొవ్వూరు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జొన్నకూటి గంగాజలం దొంగా రవి కుమార్ సాన బోయిన శ్రీను జుట్టు సత్యనారాయణ (గెడ్డ) మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.




# అంబటి రాంబాబు ను పరామర్శించిన కాపు సంఘం నేతలు

**కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి**

వైసిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రి అంబటి రాంబాబుని ఆదివారం తూర్పుగోదావరి జిల్లా వైసీపీ కాపు నేతలు కలిశారు.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు చినిమిల్లి వెంకటరాయుడు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో గుంటూరు లో బెయిల్ పై విడుదలైన అంబటి రాంబాబు ని స్వగృహం లో పరామర్శించి తాజా రాజకీయ పరిస్థితులను పై చర్చించారు.



# కనులు పండుగగా సోమేశ్వర స్వామి, జనార్దన్ స్వామి వార్ల వార్షిక దివ్య కళ్యాణం మహోత్సవాలు

**కపిలేశ్వరపురం, ఫిబ్రవరి 28 నీలగిరి వార్తా ప్రతినిధి**

కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి గ్రామంలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణం శుక్రవారం రాత్రి కనులు పండుగగా నిర్వహించారు. అయినవిల్లి మండలం వీరవెల్లిపాలెం గ్రామం శ్రీ సూర్య నారాయణ మూర్తి సత్రం వారిచే నిర్వహించిన స్వామి వారి దివ్య కళ్యాణం మహిళలు తో సహా అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో తిలకించారు. అలాగే మాచర గ్రామం లో కొలువైన జనార్ధన స్వామి ఆలయంలో శ్రీ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి వారి దివ్య కళ్యాణం వేద పండితులు మంత్రోచ్ఛారణ ల మధ్య వైభవంగా నిర్వహించారు.మాచర గ్రామ ఆలయ అర్చకులు పెదపూడి జనార్ధన్ మూర్తి పర్యవేక్షణలో వైఖానస పండితులు స్వామి వారి దివ్య కళ్యాణోత్సవాలు సందర్భంగా పాంచాలినిక దీక్ష నిర్వహిస్తున్నారు. విద్యుత్ దీపాలు తో ఆలయాలు శోభాయమానంగా అలంకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అలాగే కోరుమిల్లి గ్రామంలో కాకులపాటి సుబ్రహ్మణ్యం, పెద్దిరెడ్డి దొర బాబు, ఆచంట వీరా స్వామి, ఆరిగెల జనార్ధన్ , వీరవెల్లిపాలెం గ్రామస్తులు ముద్రగడ వంశీకులు పాల్గొన్నారు.





# అంగరలో ఘనంగా టైలర్స్ డే

**కపిలేశ్వరపురం ఫిబ్రవరి 28 నీలగిరి వార్తా ప్రతినిధి**

తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం మండలం అంగర లో శనివారం టైలర్స్ డే ను ఆదిగణపతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్ పితామహులు విలియం ఎలియాస్ హోవే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళలకు, పెద్దలకు పిల్లలకు ,దర్జీ లు అనువారు మనిషి తగ్గట్టుగా అందంగా రకరకాల డిజైన్ కుట్టించే వారే టైలర్స్ అని అన్నారు.,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జగ్గం శెట్టి స్వామి మాట్లాడుతూ దర్జీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, దర్జీల షాపులకు ఉచిత విద్యుత్, ప్రభుత్వం నుండి రాయితీలు కల్పించాలని, టైలర్ లకు 50 ఏళ్లకే పింఛను అందించాలని వారు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం శివాలయం చైర్మన్ పితాని సూర్యచంద్రరావు ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ లేగ గణపతి, వైస్ చైర్మన్ పితాని సూర్యచంద్రరావు, సెక్రటరీ స్వామి గ్రామ యూనియన్ ప్రెసిడెంట్ చిట్టంశెట్టి సోమేశ్వరరావు , కశెట్టి సత్యనారాయణ. చక్రవర్తి సలాది దుర్గాప్రసాద్ మరియు మండలంలోని టైలర్ లు పాల్గొన్నారు.





# కదులుతున్న పోసియ్య ఇల్లు పనులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ముఖ్యమంత్రి అమలులోకి తెచ్చిన పి.4 లో ఎంపికైన సనమంద్ర పోసియ్య కి అసంపూర్తి గా మిగిలిన గృహ నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. అమ్మా, నన్ను అదుకొండమ్మా అనే శీర్షికన వచ్చిన విశాలాంధ్ర లో వచ్చిన వార్తకు స్పందించి, జిల్లా కలెక్టర్ అదేశాలమేరకు జిల్లా హోసింగ్ అధికారులు పరిశీలన అనంతరం గత రెండు రోజుల నుండి పనులపై దృష్టి సారించారు. స్థానిక ఏ.ఈ అద్వర్యం లో పనులు కొనసాగిస్తున్నారు.



# యానాం అభివృద్ధి పనులకు వర్చువల్ పద్ధతిలో మోడీచే శంఖుస్థాపన

## - పుదుచ్చేరిలో సభలో పాల్గోన్న ఎమ్మెల్యే అశోక్

**యానాం:నీలగిరి వార్తా ప్రతినిధి**

పుదుచ్చేరిలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన నేపథ్యంలో ఆయన నాలుగురీజియన్లలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ పద్ధతిలో డిజిటల్గా ప్రారంభించారు. అదేవిధంగా ఆయన చేతులమీదుగా ఆదివారం కేంద్రపాలిత ప్రాంతం యానాంలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ పద్ధతిలో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక గోపాల్నగర్లో అంబేద్కర్ విజ్ఞాన్భవన్ వద్ద వర్చువల్ పద్ధతిలో భూమిపూజకు స్థానిక పిడబ్ల్యుడి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మెట్టకూరు గ్రామంలో సుమారు ఏడేళ్లపాటు నిర్వహించేలా రూ.31.62 కోట్లుతో చేపడుతున్న 6ఎంఎల్డి సామర్థ్యంగల కన్స్ట్రక్షన్ ఆఫ్ సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్కు వర్చువల్ పద్ధతిలో మోడీ భూమి పూజచేశారు. అదేవిధంగా ద్రాక్షారామ రహదారి నుంచి జాతీయరహదారి 216 మూడుతూము ల జంక్షన్ వరకు రూ. 10కోట్లుతో చేపట్టే రహదారి అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. పుదుచ్చేరిలో మోడీ సభలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ పాల్గొనగా పర్చువల్ పద్ధతిలో జరిగిన కార్యక్రమంలో ఆర్ఎఒ శివరాజ్మీనా, ఇఇ సుబ్రహ్మణ్యన్, మున్సిపల్ కమీషనర్ రాఘవన్, నాయకులు అర్ధాని దినేష్, కాటంశెట్టి రామ్మూర్తి, విళ్ల చిన్ని, రామూరాజు, కొండమూరి భాస్కరరావు, కనకాల సత్తిబాబు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం నమోదు కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలోని ప్రజలు జనసేన పార్టీ యొక్క సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని దీనివలన కలిగే ప్రయోజనాలను జనసేన పార్టీ కొవ్వూరు పట్టణ నాయకులు పోలిశెట్టి శివ వివరించారు.సభ్యత్వాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భరోసాతో పాటు పార్టీలో సముచిత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో బలమైన శక్తిగా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఉద్యమి సభ్యునిగా మీరు పార్టీ అధికారిక సభ్యునిగా గౌరవం మరియు గుర్తింపును పొందుతూ, పార్టీ నిర్మాణంలో ప్రత్యేక స్థానం కలుగుతుందని, సభలు, ర్యాలీలు, కార్యక్రమాల్లో ప్రత్యేక ప్రాధాన్యతతో ముందువరుసలో పాల్గొనే అవకాశం లభిస్తుందని,పార్టీ కమిటీల్లో కీలక బాధ్యతలు, నాయకత్వ హోదాలు పొందేందుకు సభ్యత్వం తప్పనిసరి కాబట్టి, నాయకులుగా ఎదిగేందుకు తొలి మెట్టు ఉంటుందని,అదనంగా నాయకత్వ శిక్షణ ద్వారా భవిష్యత్తు నాయకత్వానికి అవసరమైన ప్రొఫెషనల్ మార్గదర్శకత్వం అందుతుందని, అంతేకాకుండా, సభ్యులకు రూ.5, లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉండటం వలన మీ కుటుంబానికి భరోసా మరియు భద్రత లభిస్తుందని తెలియజేశారు. ఇప్పుడే మీ సభ్యత్వం నమోదు కోసం కొవ్వూరు పట్టణం పరిధిలో మీ సాదక్ క్రియా వాలంటర్ పోలిశెట్టి శివ ను ఈ నంబరు ద్వారా 9550035111 సంప్రదించాలని తెలియజేశారు.